నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
పేజీలు 8
సోమవారం | 23 ఫిబ్రవరి 2026





## నెల రోజులే గడువు జిల్లాలో 100 కోట్ల రోడ్ల పనులు మొదలు అయ్యేనా!

**-సాంకేతిక సమస్యలతో సతమతం**

**-20 పనులకే పరిమితం చేసిన సాఫ్ట్వేర్**

**-గృహ నిర్మాణం హార్టికల్చర్ కు మినహాయింపు**

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** మారిన సాఫ్ట్వేర్ నేపథ్యంలో సిమెంటు రోడ్డు పనులు ఇప్పటికీ ముందుకు సాగడం లేదు కేవలం మార్చి 31 లోగ పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికీ సాఫ్ట్వేర్ సమస్యలతో అధికారులు సతమతమవుతున్నారు. నియోజకవర్గానికి 15 నుంచి 20 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఉపాధి సాఫ్ట్వేర్ లో వచ్చిన మార్పులకు కారణంగా వీటిని తీసుకోకపోవడంతో ఈ పనుల ప్రారంభానికి ఆటంకం ఏర్పడింది. సాఫ్ట్వేర్ లో ఒక్కొక్క గ్రామపంచాయతీ నుంచి కేవలం 20 పనులకు మాత్రమే అనుమతి ఉంది. ఇందులో గృహ నిర్మాణం హార్టికల్చర్ కు మినహాయింపు ఇచ్చారు. 2022 నుంచి చేసిన పనులను అలాగే ఉంచడంతో వేలల్లో పేరుకుపోయాయి. ఇప్పుడు ఉపాధి సిబ్బంది వాటిని తొలగించేందుకు 15 రోజులుగా కసరత్తు చేస్తూ వేళల్లో పనులను తొలగిస్తున్నారు. అయినా ఇప్పటికీ 50 శాతం కూడా కొలిక్కి రాలేదు. ఈ సాఫ్ట్వేర్ సమస్య పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా 3 00 కోట్లకు పైగా పనులు రద్దయ్యే అవకాశం లేకపోలేదు ఈ పనులన్నీ ఎలాగైనా మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అటు చెయ్యకపోతే ఈ పనులన్నీ వాటికి అవే రద్దు అవుతాయి. ఇలా నెలరోజుల్లో పనులు చెయ్యమంటే సరైన మేస్త్రీలు దొరక్క కాంట్రాక్టర్లు తొందర పెట్టడం వల్ల నాసిరకంగా పనులు జరిగే అవకాశం లేకపోలేదు. అన్ని పనులు ఒకేసారి మొదలైతే వీటిని చూసుకునేందుకు సాంకేతిక సహాయకులు కూడా సరిపోయేంతమంది ప్రభుత్వం వద్ద లేరు. రెండు నెలల ముందుగా ఈ సమస్యలు పరిష్కరించి ఉంటే పనులు దాదాపు 50 శాతం అయినా మొదలయ్యేవి. అన్ని పనులు ఒకేసారి మొదలు పెట్టడం వలన సిమెంటు ఇసుక కంకర రేట్లు కూడా భారీగా పెరిగే అవకాశం లేకపోలేదు. కూలీల సమస్యలు ఏర్పడి పనులు ముందుకు సాగే అవకాశం లేదని ఇంజనీర్లు అంటున్నారు. బద్వేల్ నియోజకవర్గం లో 15 కోట్ల రూపాయల విలువ చేసే 274 పనులు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటివరకు 20 శాతం గ్రామపంచాయతీలో మాత్రమే పనులను అప్లోడ్ చేశారు. ఇప్పటికీ అధికారులు పనులు చేయమంటూ గ్రామస్థాయి నాయకులకు ధైర్యంగా చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు. దీంతో పనులు చేసేందుకు కార్యకర్తలు జంకుతున్నారు.

## పండువలా టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ



**కడప రూరల్ మేజర్ న్యూస్:** కడప జిల్లా టిడిపి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఆదివారం జిల్లా అధ్యక్షుడు చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిలు పండితుల వేదమంత్రాల మధ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటు అన్నది ప్రతి టిడిపి కుటుంబ సభ్యుని యొక్క చిరకాల వాంఛ అని నేడు శంకుస్థాపనతో నెరవేరిందన్నారు. పార్టీ పెద్దలు అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీ జిల్లా కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని.ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావించినప్పటి నుండి టిడిపి ప్రభంజనం ఈ రాష్ట్రంలో కొనసాగుతూనే ఉందని .30 ఏళ్ల తర్వాత కడపలో జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు తన చేతిలో మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఆరు నెలల కాలంలో పార్టీ జిల్లా కార్యాలయం పూర్తి చేసి కొత్త కార్యాలయంలో కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అండగా నిలిచేందుకు మనోధైర్యాన్ని చ్చేందుకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కార్యాలయంలో ఉండడం అవసరం.ఆ ఆలోచనతోనే నారా లోకేష్ పార్లమెంట్ నియోజక వర్గాలకు జిల్లా పార్టీ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించార న్నారు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తానని, భూమి పూజ కార్యక్రమా నికి కొందరు ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు రాకపోవడం వెనక వేరే కారణాలు ఏమీ లేవని,తక్కువ సమయంలో సమాచారం ఇవ్వడం వల్ల రాలేకపోయార న్నారు.పార్టీలో ఎక్కడ జిల్లా అధ్యక్షులు కి ఇతర నాయకులకు మధ్య గ్యాప్ లేదని. కొందరు బిజీ షెడ్యూల్ వలన రాలేకపోయారు అందరూ కూడా పార్టీ శ్రేయోభిలాషులే అన్నారు. తనకు, నాయకులకు

మిగతా 2లో

## కారుణించమ్మా... పోలేరమ్మా!

**-అంగరంగ వైభవంగా శెట్టివారిపల్లె పోలేరమ్మ తిరుణాల.**

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**

**-భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించిన భక్తులు.**

**గాలివీడు,మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ ఆలయం తిరుణాల మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీరుస్తూ కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మవారిని "కారుణించమ్మా... పోలేరమ్మ" అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, అమ్మవారి మూల విరాట్ మూర్తిని ప్రత్యేక పుష్పాలు, నిమ్మకాయల దండలతో విశేష పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

తిరుణాల సందర్భంగా గ్రామీణ సాంప్రదాయాలను

మిగతా 2లో



## కేంద్ర రక్షణ మంత్రిని కలిసిన కడప డిసిసిబి చైర్మన్

**బద్వేల్ మేజర్ న్యూస్:** కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ ఢిల్లీలో ఆదివారం కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. కడప జిల్లాకు మీ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నా వంతు అవసరమైన వరకు మీకు అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చినట్లుడిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.





## దేవుని అడ్డం పెట్టుకొని ఎవరు దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసులే

**-తిరుమల సెట్టింగ్లు వేస్తే ప్రతిపక్ష హోదా కూడా నోచుకోలేదు**

**-టిఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆగ్రహం**

**రాజంపేట, మేజర్ న్యూస్** దేవుని అడ్డం పెట్టుకొని ఎవరు దోచుకుంటున్నారో ప్రజలందరికీ తెలుసని, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గురించి మాట్లాడే అర్హత వైకాపా నాయకులకు లేదని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సొంత భూమి దేవునికి ఇచ్చారని వైకాపా నాయకులు చెబుతున్న మాటలు నిజమే అయితే ఆర్ ఎస్ ఆర్ లో చమర్తి కుటుంబం పేరుతో ఉన్న భూమి మీకు ఎలా వచ్చిందో ఆధారాలతో బయటపెట్టాలని, ఆధారాలతో నిరూపించుకోవాల్సిన అవసరం ఎమ్మెల్యే ఆకేపాటికే ఉందని పేద ప్రజల కోసం పనిచేసే వారైతే తమ ఎస్టేట్లోనే కళ్యాణమండపం

మిగతా 2లో

## అధ్వానంగా గ్రామీణ రహదారులు

**-గుంతల రోడ్లతో అవస్థలు**

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని కన్నంపల్లి నుంచి మోట్నూతల పల్లెకు వెళ్లే రహదారి అద్వాన్నంగా ఉంది. అలాగే మొట్నూతలపల్లె నుంచి కొత్తపల్లికి వచ్చే రహదారి కూడా అధ్వానంగా ఉండడంతో వాహనాదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ గుంతల మయంగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు గ్రామాలకు రాత్రి సమయాల్లో వెళ్లాలంటేనే గుంతలు ఎక్కడున్నాయో తెలియక ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మట్టి కోసం భారీ వాహనాలు తిరుగుతూ ఉండడంతో రోడ్లన్నీ గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంత రహదారులకు మరమ్మతులు చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.





సూర్య www.suryaa.com



## గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నాపత్రం ఆవిష్కరణ



**కలసపాడు మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నాపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఒద్దేపోగు యోహాను డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ కలసపాడులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్డ్స్ సంస్థ ద్వారా ఈ మోడల్ ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. బాలబాట విద్యార్థి విద్యార్థులు పేద దళిత విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నా రు. కార్డ్స్ సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్, కడప జిల్లా ఆర్‌సిఓ రాజు నంద్యాల ఆర్‌సిఓ జాన్సన్ గిద్దలూరు ఏసీఓ ఓబులేసు పాల్గొన్నారు.

## దేవుని అడ్డం పెట్టుకొని ఎవరు దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసులే

**(మొదటి పేజీ తరువాయి)**ఎందుకు నిర్మించారని, ఆకేపాటికీ ఎలాంటి కాంట్రాక్టులు, వ్యాపారాలు లేవంటున్నారు. సరే వందల ఎకరాల ఎస్టేట్లు ఎలా వచ్చాయి సమాధానం చెప్పాలని, భూదందాపై ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తే కోర్టుకి ఎందుకు వెళ్లారో ఆకేపాటి సమాధానం చెప్పాలని, మతిభ్రమించింది చమర్తికి కాదనీ, మీలాగా ఆయన భూకబ్జాలు చేసి, ఇతర భూములు కొల్లగొట్టి, దౌర్జన్యాలతో రాజకీయాలలో కొనసాగడం లేదు అని, 56/1 సర్వేనెంబర్ మీకు ఎలా సంక్రమించిందో చెప్పే ధైర్యం ఉంటే బహిరంగంగా ప్రకటించాలని, ఆకేపాడు చుట్టుపక్కల ప్రజల భయాన్ని భక్తిగా మార్చుకుని ఎమ్మెల్యే రాజకీయాలకు కొనసాగిస్తున్నారనీ, అసలు వందరోజుల ఇన్చార్జ్ పాలనలో ఏం చేశారని అడుగుతున్నారే మరి రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి జడ్పీ చైర్మన్ గా,జిల్లా అధ్యక్షులుగా కొనసాగిన ఆకేపాటి ఆకేపాడు ప్రాంతంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నమని, నియోజకవర్గానికి గుండె కాయ లాగా ఉన్న అన్నమయ్య డ్యామ్ పొట్టన పెట్టుకుంది ఎవరో ప్రతి ఒక్కరికి తెలుసని, ఇప్పటికీ ఆ ప్రాంతంలో వరద బాధితులను ఆదుకున్న పాపాన పోలేదనీ, గుర్తుపెట్టుకోండి మీరు వెంకటేశ్వర స్వామినే కాదు ప్రజలను కూడా మాయ చేసి, రాజకీయంగా ఎదగడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదనీ, వెంకటేశ్వర స్వామిని అవమానించడం,అవసరానికి వాడుకోవడం వైసిపి నాయకులకు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ షేక్ సిద్ధిక్,సర్పంచ్ చుక్క యానాది,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కారుణించమ్మా... పోలేరమ్మా!

**(మొదటి పేజీ తరువాయి)**ప్రతిబింబించేలా కోలాటాలు, విద్యుత్ కాంతులతో మెరిసిన చాందినీ బండ్లు, గ్రామోత్సవ ఊరేగింపులు, ఆర్కెస్ట్రా, నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాయింట్ వీల్స్, కృత్రిమ స్విమ్మింగ్ పూల్స్ వంటి వినోద కార్యక్రమాల్లో చిన్నారులు సందడి చేశారు.

**బోనాల రూపంలో మొక్కులు....**

మహిళలు కొత్త మట్టి కుండల్లో బెల్లం, పాలు, బియ్యంతో నైవేద్యం సిద్ధం చేసి, పసుపు, కుంకుమ, వేప మండలతో అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చీరా--సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా పెద్దగొడుగు స్వామి...**

తూముకుంట గ్రామంలో వెలసిన శ్రీ వీరమల్లేశ్వర స్వామి ఆలయం ప్రతిరూపమైన పెద్దగొడుగు స్వామి తిరుణాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఛత్రం రూపంలో శివస్వరూపంగా దర్శన మిచ్చిన స్వామిని చూసి భక్తులు భక్తిపారవశ్యానికి లోనయ్యారు.



**అన్నదాన శిబిరాలు....**

భక్తుల సౌకర్యార్థం పలుచోట్ల అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పోలేరమ్మ, ఆంజనేయ స్వామి ఆలయాల పరిధిలో భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. మొత్తం మీద శెట్టివారిపల్లె పోలేరమ్మ తిరుణాల భక్తి, భక్తుల సందడి, సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించబడింది.

## పండుగలా టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

**(మొదటి పేజీ తరువాయి)**ఎలాంటి విభేదాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, గోవర్ధన్, హరి ప్రసాద్, శివ కొండారెడ్డి,కొండారెడ్డి ,పార్థసార రెడ్డి, ముక్తియార్ ,దండు అనిల్ , సుబ్బారెడ్డి, ,జిల్లా కార్యనిర్వా కార్యదర్శిలు పార్టీ మండల అధ్యక్షులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు.



# రైతు సేవలో కూటమి ప్రభుత్వం

**- కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**- రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం**

**- ఎమ్మెల్యే పూ త్తా, కృష్ణ చైతన్య రెడ్డి**



**కమలాపురం మేజర్ న్యూస్:** రైతు సేవలో రైతు శ్రేయస్ కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు పనిచేస్తుందని ఎమ్మెల్యే పూత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు.ఆదివారం సాయంత్రం మార్కెట్ యార్డ్ నందు శనిగల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నివేళలా రైతు శ్రేయస్ కోసమే పాటుపడుతుందని రైతులకు ఎప్పుడు ఏ అవసరం కావాలనో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బాగా తెలుసు అని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎకరాకు 10 క్వింటాలు రోజుకు ఒక రైతుకు ప్రతిరోజు 40 క్వింటాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. దిగుబడికి తగ్గట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం క్వింటా శనిగకు 5875, మినుములకు,7800, కందికి,8000, పెసలకు,8768, రూపాయలు ప్రకటించిందని వివరించారు.వ్యవసాయ అధికారులు కమలాపురం నియోజకవర్గంలోని రైతులకు అధిక ప్రాధాన్య తీస్తున్నారని జిల్లా వ్యాప్తంగా కమలాపురం నియోజకవర్గంలోని అధిక శాతం యూరియా పంపిణీ చేశారని రైతుల కోసం ఎల్లవేళలా పనిచేస్తామన్నారు నేటి నుంచి కమలాపురం మార్కెట్ యార్డ్ నందు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని రైతులు తమ పండించిన శనగలను ఇక్కడ అమ్ముకోవచ్చు అన్నారు, రైతులకు అన్ని విధాలుగా సరసమైన ధరకే కొనుగోలు చేస్తారని ధర దళారుల చేతిలో మోసపోకుండా ప్రతి రైతు ఈ కేంద్రంలో శనిగలు అమ్ముకోవచ్చునన్నారు ఈ కొనుగోలు కేంద్రంలో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తారని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో మొదటగా కమలాపురం నియోజకవర్గంలో చాలామంది రైతులు ఉల్లి పంట వేసి నష్టపోయారని ఆ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొరగానే వెంటనే కమలాపురం నియోజకవర్గంలోని ఉల్లి రైతులకు నష్టపరిహారం అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రైతులకు ఏ అవసరం వచ్చినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు రైతులు సంఘాలుగా ఏర్పడి వ్యవసాయ పద్ధతులపై చర్చించి వాటిని ఆచరిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతుల కోసం ఒక యాప్ ని ఏర్పాటు చేసిందని ఆ యాప్ ద్వారా రైతు తను పండించే పంట కు ఎంతవరకు ఎరువులు వాడాలి ఎంతవరకు ఎరువులు వాడకూడదని విషయాన్ని కూడా అదే విధంగా అధిక ఎరువులు వాడితే జరిగే అనర్థాలను కూడా ఆ యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు.అదేవిధంగా ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని దాని ద్వారా అవసరమైన వరకే ఎరువులను వాడవచ్చును అన్నారు అలాగే జిల్లాలో 21 సెంటర్లు శనిగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని మన కమలాపురం నియోజకవర్గంలోనే నాలుగు మండలాలలో శనిగలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు రైతులు తమ పండించిన పంటలను దూర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి రైతులకు తమ పండించిన పంటను తమ ప్రాంతంలోని అమ్ముకునే విధంగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందన్నారు చాలామంది శనగలు కొనుగోలు చేసే దళారులు మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి మోసాలకు రైతులు గురికా వద్దన్నారు. చాలామంది దళారులు రైతుల నుంచి అధికతుకాలు తీసుకొని శనిగలు కొనుగోలు చేస్తున్నారని ఇది రైతులను మోసగించిన రైతులు మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వమే రైతుల నుంచి శనిగలు కొనుగోలు చేస్తుందని ఇక్కడ తూకం ఒకేలా ఉంటుందని రైతులకు అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు రైతులు తమ పిల్లలు కూడా భూమి విలువ వ్యవసాయ పద్ధతులు తెలియపరచాలని చాలామంది రైతు పిల్లలు ఉద్యోగాలు చేస్తూ ఉంటారని వారందరికీ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తే వారు కూడా ఏదో ఒక రకంగా రైతులకు ఉపయోగపడతారన్నారు చాలామంది అనవసరంగా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని ప్రభుత్వం రైతులకు ఏమి చేయలేదని రైతులను మోసగిస్తుందని ఇలాంటి అబద్ధం మాటలు చెప్తూ ఉంటారని రైతులు వారి మాటలు నమ్మవద్దన్నారు రైతులకు ఏ అవసరం వచ్చిన వాటిని తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని రైతులు ఎక్కువ అవసరం వచ్చినా యూరియాను తెప్పించేందుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని మనం ఎంత అడిగినా వెంటనే అందుకు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు వ్యవసాయ శాఖ కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఏ అవసరం వచ్చిన రైతులకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేస్తుందని ప్రతిపక్షం విమర్శిస్తుందని రాయలసీమలో సాగునుడి ప్రాజెక్టుల విషయంలో కానీ కూటం ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని త్వరలో సర్వరాయ సాగర్ ప్రాజెక్టు కూడా పూర్తి అవుతుందని దాని ద్వారా కమలాపురం నియోజకవర్గంలో రైతులకు సాగు త్రాగునీరు అందెందుకు కృషి చేస్తామని ఒక సంవత్సరంలోనే 2.500 కోట్ల రూపాయలు హంద్రీనీవాకు పూర్తిచేసేందుకు ఖర్చు చేస్తుందని దాని ద్వారా అనంతపురం చిత్తూరు జిల్లాలకు త్రాగు నీటితో పాటు సాగునీరు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ బడ్జెట్ లో మనకు 600 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ప్రాజెక్టుల పూర్తి కోసం పులివెందుల నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందిన విషయం గుర్తించాలన్నారు రాయలసీమను ఆర్టికల్చర్ చేస్తామన్న చేస్తామని ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ నరసింహారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి మార్కెట్ యార్డ్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి వాసుదేవరెడ్డి ఖాదర్ బాషా జంపాల,నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి దివాకర్ రెడ్డి కంకర్ సుబ్బారెడ్డి వల్లూరు మండల అధ్యక్షుడు లేబాకు నాగేశ్వర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు





## శ్రీ నాగనాథేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

-అధికారుల సమక్షంలో పాత కట్టడాల తొలగింపు!





**ఖాజీపేట మేజర్ న్యూస్:** మండలపరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నాగనాథేశ్వర స్వామి దేవాలయం సరికొత్త హంగులతో ముస్తాబు కానుంది. పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఆదివారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో పాత ఆలయ తొలగింపు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తయిందని ఆలయ చైర్మన్ గంగవరం వెంకట సూర్య సుమన్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, మరియు దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా పక్కా ప్రణాళికతో పనులు నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తిగా భక్తుల నుంచి సేకరించిన విరాళాలతోనే జరుగుతుండటం విశేషం. ప్రతిపైసాను ఆలయ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు చైర్మన్ సుమన్ రెడ్డి తెలిపారు.స్థానిక శాసనసభ్యులు ఈ ఆలయంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, వారి సహకారం మరువలేనిదని ఆలయ చైర్మన్ సూర్య వెంకట సుమన్ రెడ్డి అన్నారు.గ్రామ పెద్దలు, భక్తులు,అధికారుల సమన్వయంతో నేడు ఈ కార్యక్రమం విజయవంతమైంది. త్వరలోనే అద్భుతమైన రీతిలో నాగనాథేశ్వరుని ఆలయాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులోకి తెస్తాం అని ఆలయ చైర్మన్ వెంకట సూర్య సుమన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీఫణి సుజయశీల, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలకు ఘన నివాళులు



**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య సంగ్రామ మేధావి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరియు విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలకు ఘన నివాళులు అర్పించారు.ఆజాద్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా, స్వాతంత్ర్య భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను నేతలు గుర్తు చేశారు.అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా విప్లవ పోరాటాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇంతియాజుద్దీన్, కే. మహబూబ్ బాషా, ఈ.ఎస్. మొహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిషేక ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** ఈనెల ఫిబ్రవరి 26న జరగబోయే మఠాధిపతి శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకానికి సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మైదుకూరు సీఐ శివశంకర్ మరియు పోలీసులు పరిశీలించారు ఈ మహోత్సవంలో సంప్రదాయ వ్యవహారాలకు భంగం కలగకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ చేయవలసిన ఏర్పాట్లు కోసం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం విచ్చేసి మేనేజర్ ఈశ్వరాచారి పిపిఎన్ ప్రసాద్ దత్తాత్రేయతో కార్యక్రమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ పరిసరాలను పరిశీలించి సీఐ శివశంకర్ ఎస్ఐ శివప్రసాద్ మఠం యాజమాన్యానికి తగు సూచనలు చేశారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం ఎర్రగుంట బస్టాప్ వద్ద ఆదివారం స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటనలో చల్లా సురేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు నారాయణ రెడ్డి పల్లి గ్రామం ముద్దినేని వడ్డేపల్లి కి చెందిన సురేష్ తన ద్విచక్ర వాహనంలో ఎర్రగుంట్ల సమీపంలోని బాలికల గురుకుల పాఠశాలలో తమ కుమార్తె వద్దకు వెళుతుండగా అదుపుతప్పి రోడ్డుపై పడ్డట్టు తెలిపారు. దీంతో వ్యక్తి ముఖానికి గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.



# నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమై మార్చి 18వ ముగియనున్నాయి. సంబేపల్లి, చిన్నమండెం మండలాలలోని ఆరు కళాశాలల విద్యార్థులకు సంబేపల్లి మండలం ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికలగురుకుల విద్యాలయంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రానికి చీఫ్ డిపార్ట్మెంటల్‌గా సునీత, మహమ్మద్ అలీ ఖాన్ లను నియమించినట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, సంబేపల్లి లోని ఆదర్శ పాఠశాల, దేవపట్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, చిన్నమండెం మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలల ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ డిపార్టుమెంటు అధికారులు తెలిపారు. ప్రథమ సంవత్సరం 363 మంది, ద్వితీయ సంవత్సరం 313 మంది




విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదన్నారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమై 12 గంటలకు పూర్తవుతుందన్నారు. విద్యార్థులు 8:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి వైద్యం కోసం ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉంటారన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం 2వ వార్షికోత్సవ పూజలు





**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** సింహాద్రిపురం మండల లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రెండో వార్షికోత్సవ పూజలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి ప్రాతకాల పూజలు స్వామి వారి కి పంచామృత అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చక స్వామి హరిప్రసాద్ శర్మ నిర్వ హించారు కంకణ దారులు మరియు 8 మంది దంపతులు పాల్గొని కల్యాణ తంతుని నిర్వహించారు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వ హించారు ఈ కార్యక్రమం విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారి భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు కార్య క్రమం లో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతోని ఆరోగ్య మహాభాగ్యం

**పులివెందుల మేజర్ న్యూస్:** యోగాతో ఆరోగ్యం భాగ్యమని మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ మెమోరియల్ పార్కు నందు యోగా గురువు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మునికుమార్ యోగ గురువు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగా చేయడం వల్ల తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. మహిళలు ప్రజలతోపాటు చిన్న పిల్లలు కూడా యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు యోగతో ఆరోగ్యంతో పాటు ఆలోచనలు కూడా మంచి



ప్రవర్తనతో మెలగ వచ్చు అన్నారు అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ ఒక గంట సేపు చేయాలన్నారు

## వెంకటరెడ్డి పల్లెలో వివాహ రిసెప్షన్ కు హాజరైన అంబటి రాంబాబు, కొరముట్ల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**ఆదివారం వెంకట్ రెడ్డి పల్లి గ్రామం నందు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు చిల్లా గురివిరెడ్డి కుమారుడు యూకే వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్ చిల్లా కిరణ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.అంబటి రాంబాబు కు శాలువాలతో, పూలమాలలతో,పూలబుకేతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి కార్యకర్తలు నాయకులతో కాసేపు మాటామంతి నిర్వహించి అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్త వివాహ రిసెప్షన్కు విచ్చేసిన అంబటి రాంబాబు కు ముందుగా కోడూరు నియోజకవర్గ ప్రజలు తరఫున స్వాగతం తెలియజేస్తూ ఏది ఏమున్నా ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిత్వం గల వ్యక్తి అంబటి రాంబాబు అన్న అలాంటి రాంబాబు అన్న ఇంటి పై ఇటీవలే కూటమి నాయకులు చేసిన దాడినీ వివరిస్తూ నారా లోకేష్ రెడ్డి బుక్ రాజ్యాంగంలో భాగంగానే ఇటువంటి దాడులు దుశ్చర్యలకు కూటమి నాయకులు దిగుతున్నారని అయినా కానీ ఎక్కడ భయపడకుండా, జైలు నుండి వచ్చిన తర్వాత అంతకు ఇంతే రెట్టింపు ఉత్సాహంతో అంబటి రాంబాబు అన్న ఉన్నారని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు తమకు అండగా ఉంటారని కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు.అంబటి రాంబాబు మాట్లాడుతూ రైల్వే కోడూరుకు కు చెందిన ఉకె సోషల్ మీడియా కార్యకర్త వివాహ రిసెప్షన్ కు విచ్చేసిన నాకు ఇంతటి అభిమానం చూపిన నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అంటూ గత 2012 బై ఎలక్షన్



సమయంలో ఈ ప్రాంతానికి మొట్టమొదటిగా విచ్చేశానని 18 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నానని అనంతరం కోర్టు వారి ఆదేశాలతో బెయిల్ పై విడుదలయ్యానని కూటమి నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంత అణగతొక్కాలని అవసరమైతే జైలు జీవితం గడిపే దానికైనా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారని మీ ఉడత బెదిరింపులకు ఎవరో భయపడరని ఈ రెండు సంవత్సరాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిపోయిందని ఇక ఈ టిడిపి ప్రభుత్వం జీవితంలో గెలిచే అవకాశాలు లేవని వచ్చే 2029 లో. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రినీ చేసుకోవడానికి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కిషోర్ రెడ్డి, వ్వ శ్రీనివాసులురెడ్డి, పండుగాయల రత్నాకర్, సినియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, జిల్లా యూత్ సెక్రెటరీ దమ్ము రఘు , దొంతి రెడ్డి రాజారెడ్డి సిద్దు రాయల్,ఎంపీటీసీ బండారు మల్లికార్జున,మహిళా నాయకురాలు నారాయణమ్మ, అరుణమ్మ, ఎంపీటీసీ పుష్పలత, గౌసియా, నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రాలు ఆవిష్కరణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన పురాతన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయము 10 గంటలకు స్వామివారి సన్నిధిలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ స్వామి వారు ఆలయ చైర్మన్ చాటకుండు సత్య సంజీవ కుమార్ దేవాదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్ర మం అత్యంత వైభవంగా జరిగినది ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మరియు ఆలయ చైర్మన్ మరియు దేవాదాయ శాఖ ఈవో మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయని మార్చి నెల 8వ తేదీ వరకు ప్రతిరోజు పగలు 8 గంటలకు రాత్రి 8 గంటలకు శ్రీవారిని శ్రీదేవి భూదేవి సమేతంగా గ్రామ మాడవీధుల్లో గ్రామో త్సవ కార్యక్రమం కనుల పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారుఅంతేకాకుండాప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అని చెప్పారు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన రోజులు మార్చి నెల మూడవ తేదీ ఉదయం 8 గంటలకు మోహిని అలంకారం రాత్రి 8 గంటలకు గరుడోత్సవం నాల్గవ తేదీ పగలు ఉత్సవము రాత్రి శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం భక్తులకు అన్నదాన కార్యక్రమం సంగీత విభావరి కార్యక్రమం ఏనుగు వాహనంపై శ్రీవారి బ్రహ్మోత్సవం జరుగుతాయని తెలిపారు 5వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నూతనంగా ఒకటిన్నర కోటి రూపాయలు దాతల సహకారంతో ఖర్చుపెట్టి నూతనంగా తయారు చేయించిన రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా





నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు ఆరవ తేదీ స్వామివారి పుష్కరిణిలో సాయంత్రం రంగురంగుల దీపాలంకరణలో శ్రీవారికి తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలోముఖ్యమైన కార్యక్రమం మార్చినెల 8వ తేదీ పూలంగి సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగానిర్వహిస్తున్నట్లుతెలిపారు ఈ కార్యక్రమాల లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులుకావాలని స్వామివారి బ్రహ్మోత్సవా లను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు మెంటా చంద్రయ్య ఓంటే పీరయ్య నల్లి నరసింహులు సంపతి వెంకటసుబ్బయ్య ఆనగొంది ఓబులేసు నాగయ్య గారి సుబ్బయ్య బుచ్చం గారి సుబ్బరాయుడు చెవుల ప్రసాదు దేవాదాయ శాఖ సిబ్బంది కొండయ్య రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## భారత భారతి సాహిత్య రత్నాకర పుత్తా పుల్లారెడ్డి సాహిత్య సమాలోచన జాతీయ సదస్సుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన కడపలో జరిగే భారత భారతి సాహిత్య రత్నాకర పుత్తా పుల్లారెడ్డి సాహిత్య సమాలోచన జాతీయ సదస్సుకు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆదివారం వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సాహిత్య రథసారథి జింకా సుబ్రమణ్యం ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 28 మార్చి 1వ తేదీల్లో కడప ఐఎంఏ హాల్లో జరిగే రెండు రోజులు జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా



నంద్యాల వరద రాజుల రెడ్డి ఆహ్వానించామని, ఆయన సానుకూలంగా స్పందించి పుల్లారెడ్డి ఆయనకు చిరకాల మిత్రులని, ఆయన భారత, భాగవత, రామాయణాలకు సంబంధించిన ఎన్నో అపూర్వ గ్రంథాలు రాశారని, ఆయన రచనలపై రెండు రోజులు జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమని తప్పకుండా ఈ సదస్సుకు హాజరవుతానని చెప్పారని వివరించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో, ప్రముఖ వైద్యులు డాక్టర్ పుత్త బాలిరెడ్డి పర్యవేక్షణలో రెండు రోజులు జరిగే ఈ సదస్సులో పుల్లారెడ్డి రచనలపై 18 మంది పరిశోధకులు పత్ర సమర్పణ చేస్తారని, భారతీయ ఇతిహాసాలైన భారత, రామాయాలపై సంపూర్ణమైన అవగాహన రావాలంటే ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో వక్తలు ప్రసంగించే ఉపన్యాసాలు వినాలని, జిల్లా వ్యాప్తంగా సాహితీ మిత్రులు ఈ సదస్సుకు తరలిరావాలని తెలియజేశారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-302 డైరెక్టరీ ఆవిష్కరణ

**నందలూరు మేజర్‌న్యూస్:** రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో స్కూల్ ఎండి కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ డైరెక్టరీ 2026 ను వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవి రాజు ఆవిష్కరించి తదుపరి నందలూరు వాకర్స్ క్లబ్ -2026 చైర్ పర్సన్స్ మన్నెం. రామ మోహన్, కుర్రా. మణి యాదవ్, మోడపోతుల రాములను



ప్రెసిడెంట్ ఘనంగా సత్కరించి క్లబ్ ద్వారా చేస్తున్న సేవలనుప్రశంసించడంజరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ చైర్ పర్సన్ మన్నెం.రామ మోహన్ మాట్లాడుతూనందలూరువాకర్స్ క్లబ్ మిత్రులందరికీ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరి మంచి కార్యక్రమా లను నిర్వహిం చడానికికృతనిశ్చయంతో ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు శరత్ కుమార్ రాజు( వాకర్స్ మ్యాగజైన్ ఎడిటర్ ) కోనేటి రవిరాజు ( సెక్రటరీ, తిరుపతి) ముని కృష్ణ యాదవ్ ( ట్రెజరర్) మోహన్( పుత్తూరు వాకర్స్ అసోసియేషన్) సీనియర్ అడ్వకేట్ నాజర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

## మిట్స్ విద్యార్థులకు కాలుష్య నియంత్రణ - మనందరి బాధ్యతపై అవగాహన

### - ముఖ్యఅతిథిగా హాజరైన పర్యావరణ ఇంజనీర్ కె.సుధ




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ స్టూడెంట్స్ చాప్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,కడప వారి ఆధ్వర్యంలో ఆదివారం కాలుష్య నియంత్రణ - మనందరి బాధ్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలుష్య నియంత్రణ మండలి కడపకు చెందిన పర్యావరణ ఇంజనీర్ కె.సుధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పల్లె,పట్టణం,నగరం అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలుష్య నివారణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయని,ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మరియు రీసైక్లింగ్ ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. సాంకేతి కంగా అభివృద్ధి చెందడం ఎంత ముఖ్యమో,అంతే బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాలుష్యం పెరిగితే అనేక వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని,కరోనా వంటి మహమ్మారులు కూడా పర్యావరణ అసమతుల్యతకు ఉదాహరణల న్నారు.విద్యార్థులకుశబ్దకాలుష్యం,నీటి కాలుష్యం, గాలి కాలుష్యం వంటి వివిధ రకాల కాలుష్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలోడీన్-స్కూల్ అఫ్ కంప్యూ టింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్,విభాగాధిపతి డాక్టర్ విజయ్‌కుమార్ నటేశన్,డాక్టర్ఏ.విపవన్ కుమార్, యూనివర్సిటీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యా లవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఆదివారం రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొర్రపాడు రోడ్ లోనిఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి, డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని, బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించి సాయిధ పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ధైర్యం, త్యాగం నేటి యువతకుస్ఫూర్తిని ఇస్తుంది దేశంకోసంప్రాణాలనుఅర్పించగల సాహసం సమాజం పట్ల కర్తవ్యం బద్ధతను ఆయన జీవితం మనకు నేర్పిస్తుందని వివరించారు.ఈకార్యక్రమంలోపాల్గొన్నవారుఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాల యం పాలకమండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడిబోర్డు మెంబర్‌మారుతి ప్రసాద్, జింకా సుబ్రహ్మణ్యం, భాస్కరరావు, ఆకేపాటి శంకర్ రెడ్డి , నాగేంద్ర రెడ్డి, జి.నారాయణ రెడ్డి, రామ గోవిం దరెడ్డి,రామలింగారెడ్డి,పగిడాల,జనార్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ముడివేముల కొండారెడ్డి, పద్మా వీరన్న, గురు మోహన్ రెడ్డి, కోట ఓబుల్ రెడ్డి, అట్లా నరసింహారెడ్డి, గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏరువా లక్ష్మిరెడ్డి, ఎడవల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాతృ భాష దినోత్సవం సందర్భంగా పంతగానికి కళాశ్రీ పురస్కారం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కు శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం ను పురస్కరించుకొని విజయవాడలోని పుచ్చలపల్లి సుందరయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు కవుల సమ్మేళనంలో భాగంగా భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా కళాశ్రీ పురస్కారం స్వీకరించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

### - ఘనంగా వర్ధంతి వేడుకలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆంగ్లేయులపై పోరాటం ప్రారంభించిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం నరసింహారెడ్డి 179వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లా డుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామం ముందే నరసింహారెడ్డి ఆంగ్లేయుల దుష్ట పాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందారన్నారు. ఆయన తలను కోయలకుంట్ల కోటగుమ్మానికీ 30 ఏళ్ల పాటు వేలాడదీశారని, ఆంగ్లేయులకీ సింహస్వప్నం ఉండేవాడని స్పష్టమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, నాయకులు రామకృష్ణ, అమర్, ఉత్తన్న, బద్రీ, వెంకటేషు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులతో కిక్కిరిసిన తంబళ్లపల్లె...



### అశేష జనవాహిని మధ్య జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు, ఏపీ హస్తకళ అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జి పోతుల సాయినాథ్,మదనపల్లి ఇంచార్జ్ రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర లను జనసేన మండల నాయకులు సిద్ధమల్ రెడ్డి, ఎద్దుల నరసింహుల సారధ్యంలో వందలాది జనసైనికులతో తంబళ్లపల్లె పురవీధుల్లో భారీ ర్యాలీతో జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి నినాగాలతో హోరెత్తించారు. తంబళ్లపల్లె క్రాస్ రోడ్‌లో జనసేన పార్టీ జెండా అశేష జనవాహిని మధ్య హరిప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్ ఎల్ వి కళ్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభలో హరిప్రసాద్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఇంచార్జ్ సాయినాథ్‌కుకార్యకర్తలుసహకరించాలని చెప్పడం తో హర్షద్వానాలు మిన్ను ముంటాయి. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పథకాలు పరుగులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోడెద్దుల పాలన రాష్ట్ర భవిష్యత్తు కోసం అలుపెరగని కృషి చేస్తున్నట్లు కొనియాడారు. అవినీతి వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పై నిప్పులు పోసుకుంటున్నట్లు విమర్శించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఈనెల 26 నుండి జనసేన సభ్యత్వం ఊపందుకోవాలని నియోజక వర్గంలో25వేలసభ్యత్వంచేపడితే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను తంబళ్లపల్లె కు రప్పించే బాధ్యత నాదేనని కార్యకర్తల ఈలల కేకల మధ్య ప్రకటించారు. తంబళ్లపల్లెలో జనసేన కార్యక్రమం విజయవంతం చేయడంలో సాయినాథ్ తో పాటు సిద్ధమల్ రెడ్డి, ఎద్దుల నరసింహులు, కార్యకర్తల కృషిని ప్రశంసించారు. రాష్ట్రం స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెడుతోందని మరో 15 ఏళ్లు కూటమి పాలనకొనసాగిరాష్ట్రందేశంలోనే మొదటి స్థానంలో నిలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు, మండలంలోని నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కరుణాకర్, మనోహర్, సురేష్, బి మల్లికార్జున, నరేంద్రనాయుడు,రఘు,రవి,కిరణ్,రమేష్ నాయక్, హసన్, శ్రీధర్, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, జనసేన,టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# భక్తులతో కిటకిటలాడిన నల్ల గంగమ్మ తల్లి ఆలయం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండలకేంద్రానికిసమీపంలో కొలువై ఉన్న దేవరరాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు నిండిపోయాయి ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో తీర్థ ప్రసాదలను పంచిపెట్టారు

# రైతు పక్షపాతి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

### బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీదేవి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి, సామాన్య ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేస్తున్న కృషి అనిర్వచనీయమని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీదేవి కొనియాడారు.ముఖ్యంగా, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి, పట్టుబట్టి 36 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఈ రిజర్వాయర్ పూర్తయితే కర్నూలు,కడప జిల్లాల సరిహద్దుల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది.రెండు పంటల సాగుకు మార్గం సుగమం కావడంతో రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి.నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ అని, ఆయన సేవలు రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని లక్ష్మీదేవి స్పష్టం చేశారు.మైదుకూరు గడ్డపై సాగునీటి కష్టాలను శాశ్వతంగా దూరం చేసే దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే గారి కృషిపై బిజెపి నేత లక్ష్మీదేవి హర్షం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి రూ. 36 కోట్ల భారీ నిధులను సాధించడం సామాన్య విషయం కాదు. ఇది కేవలం నిధుల మంజూరు కాదు, వేలాది రైతు కుటుంబాల ఆశల మంజూరు. రెండు పంటల సాగుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతోంది.ఎమ్మెల్యే గారి అకుంఠిత దీక్షతో మైదుకూరు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఆయన నాయకత్వం ఈ ప్రాంతానికి ఒక వరం అని ఆమె పేర్కొన్నారు.

# నగరంలో హ్యాపీ సండే కార్యక్రమం




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హ్యాపీ సండే కార్యక్రమం నగరంలోని భగత్ సింగ్ నగర్ పార్కు వద్ద ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, యువతతో పాటు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న హ్యాపీ సండే కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించడమే కాకుండా సామాజిక ఐక్యతను పెంచే మంచి కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు.నగర ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రతి ఆదివారం నిర్వహించే హ్యాపీ సండే కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హ్యాపీ సండే సంబరా లలో ఉల్లాసముగా బద్వేల్ పురపాలక సంఘం అధికారులు



### మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, బద్వేల్ పట్టణ ప్రజల ఉల్లాసం మరియు ఆరోగ్యం కోసం నిర్వహించిన 'హ్యాపీ సండే' కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు ఉల్లాసంగా పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం బద్వేల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ పి.వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.లక్ష్యం: ఆదివారం ఉదయాన్ని ఆటపాటలతో గడుపుతూ, మానసిక ఒత్తిడిని దూరం చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడం.పాల్గొన్న వారు: మునిసిపల్ సిబ్బంది, మెప్మా కుటుంబ సభ్యులు, సచివాలయం సిబ్బంది,పట్టణ ప్రజలు, మహిళలు, యువత మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజేతల జాబితా & బహుమతుల ప్రధానం: పోటీలలో గెలుపొందిన వారికి గౌరవ కమిషనర్ స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు.టగ్ ఆఫ్ వార్ విజేత వెంకట సుబ్బమ్మ బృందం.రన్నర్ విజేతగాఫర్హానా బృందం గెలుపొందన్నారు. మ్యూజికల్ చైర్ పోటీలలోప్రథమ: లక్ష్మిద్వితీయ: వెంకట సుబ్బమ్మ,గ్లాస్ బెలూన్ పోటీలలో ప్రథమ, విష్ణు ప్రియద్వితీయ,లక్ష్మి విజేతలగా లెమన్ స్పూన్ విజేతలు స్వాతి, బుజ్జి మరియు విజయ లక్ష్మి గెలుపొందగా చిన్నారుల విభాగంలో ఆటపాటీలు నిర్వహించారు. కమీషనర్ గారి సందేశం: ప్రజలందరూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండా లనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ 'హ్యాపీ సండే' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి నెల 2వ మరియు 4వ ఆదివారం ఇలాగే ఉత్సాహంగా పాల్గొని బద్వేల్‌ను ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దుదాం అని కార్యక్రమంలో వివరించారు.

# ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఓసి, బిసి విద్యార్థులు 1.9.2014 నుండి 31.8.2016 ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు1.9.2012 నుండి31.8. 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు.ఫిబ్రవరి 23 తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఓసి,బీసీ విద్యార్థులు 200రూపాయలు,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు125రూపాయలుపరీక్షరుసుంచెల్లించాలన్నారు.ఓసి,బిసి విద్యార్థులకు35మార్కులుఎస్సీ,ఎస్టీవిద్యార్థులకు30మార్కులురావాలన్నారు. విద్యార్థుల రిజర్వే షన్ల ఆధారంగానే సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు ములకలచెరువు ఆదర్శ పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం తాళ్ళపాకలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కే. శరత్ కుమార్ రాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని రోగులకు రక్తపోటు, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, కంటి మరియు ఇతర సాధారణ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కే. శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ సామాజిక సేవా కార్యక్రమాలనునిరంతరం చేపడుతోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు మరియు సేవాకార్యక్రమాలునిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈసందర్భంగావైద్యులను, వాకర్స్ ప్రతినిధులను శరత్ కుమార్ రాజు బృందం శాలువా మెమెంటులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు కే.సుబ్బరామ రాజు, డాక్టర్ పి. పెంచలయ్య, ఏ.వెంకట సుబ్బయ్య నాయుడు, చేజర్ల సుబ్రమణ్యం రాజు, కోనేటి రవిరాజు, ఎస్ నా సరుద్దీన్,భరత్ కుమార్ రాజు పాల్గొన్నారు.



# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లె నేటి నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.ఉదయం 9 గంటల నుండి పరీక్షలు ప్రారంభమ వుతాయని 8-30 గంటలకు పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అను మతించారని విద్యార్థులు సకాలంలో ముందస్తుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎం.కే.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థులు మొదటి సంవత్సరం 241 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 288 మంది విద్యార్థులు హాజరు అవనున్నట్లు తెలిపారు.



## నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

- 23 నుంచి మార్చి 18 వరకు - ప్రిన్సిపాల్ దుగ్గన్న



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు పిబ్రవరి 23 సోమవారం నుండి మార్చి 18 బుధవారం వరకు ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి (మధ్యాహ్నం) 12:00 గంటల వరకు జరుగును అని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరోక్ష కేంద్రానికి చేరుకోవాలి, ఫిబ్రవరి 23 న మొదటి సంవత్సరం తెలుగు 197 మంది విద్యార్థులు, పిబ్రవరి 24 న రెండవ సంవత్సరం తెలుగు 203 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు అని తెలిపారు. విద్యార్థులకు మెబైల్ పోన్స్, స్మార్ట్ వాచ్, పరికరాలు నిషేదం. మాస్ కాపీయింగ్ తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజ్ చీఫ్ సూరంండెంట్ డాక్టర్ యస్.సి. దుర్గన్న , డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ సి.సుజాత తెలయజేశారు. విద్యార్థులందరూ పరీక్ష కుతొలిరోజుగంటముందుగాహాజరుకావాలని విద్యార్థులకు సూచించారు.

## చిందులూరు, చింతకుంట, మల్లేల వారి కళ్యాణ వేడుకల్లో రెడ్యం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం పరదిలోని , అన్నపుశాస్త్రులపల్లె గ్రామానికి చెందిన చింతకుంట రామలక్ష్మి రెడ్డి ఏకైక పుత్రిక ఉమా దేవి, హర్ష వర్ధన్ రెడ్డిల కళ్యాణం దువ్వూరులోని దేవన్ష్ కళ్యాణ మండపంలో జరిగింది.అలాగే దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన మల్లేల చిన్న కొండయ్య జ్యేష్ఠ పుత్రుడు నట రాజ్, సుమలత ల కళ్యాణం దువ్వూరు లోని సి.వి.వి కళ్యాణ మండపంలో జరిగింది.ఈ కళ్యాణ వేడుకల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొని నూతనవధూవరులుకలకాలంచూడముచ్చటైనజంటగా ఉండాలని అక్షింతలు చల్లిదీవించారు. వివాహ వేడుకల్లో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## చింతకుంట లక్ష్మిరెడ్డి కుమార్తె కళ్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి. ఆదివారం దువ్వూరు మండలం పరదిలోని , అన్నపుశాస్త్రులపల్లె గ్రామానికి చెందిన చింతకుంట రామలక్ష్మి రెడ్డి కుమార్తె ఉమాదేవి ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామానికి చెందిన చల్లా వెంకటరమణారెడ్డి కుమారుడు హర్ష వర్ధన్ రెడ్డి ల కళ్యాణం దువ్వూరు లోని దేవన్ష్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు చల్లి ఆశీర్వదించారు . ఈ వివాహ వేడుకల్లో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## మండల స్థాయి ప్రతిభా పరీక్ష...

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలో మొట్టమొదటిసారిగా విద్యా శాఖ అధికారుల ఆధ్వర్యంలో , జిల్లా విద్యాశాఖ అధికారుల అనుమతితో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల లోని ఐదవతరగతి చదువుతున్నవిద్యార్థులందరికీ26.02.2026 తేదీన వెల్లటూరు జిల్లాపరిషత్ హైస్కూల్ నందు మండల స్థాయి"" ప్రతిభా పరీక్ష ""నిర్వహించ తలపెట్టినట్లు టాలెంట్ టెస్ట్ఆహ్వానకమిటీ((పెండ్లిమర్రి)) వారు తెలిపారు.

# నేటి నుంచి శనగ కొనుగోలు ప్రారంభం

▪ క్వింటాలుకు రూ.5,875 మద్దతు ధర ▪ మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్



**పులివెందుల మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రంలలో సోమవారం ఉదయం నుంచి శనగల కొనుగోళ్లు ప్రారంభమవుతున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ ఆదివారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఈ కేంద్రానికి అనుమతి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.శనగలకు క్వింటాలుకు రూ.5,875 కనీస మద్దతు ధర నిర్ణయించిందని స్పష్టం చేశారు.ప్రస్తుత రబీ సీజన్‌లో మండలంలో సుమారు 7,500 ఎకరాల్లో 1,875 మంది రైతులు శనగ పంట సాగు చేసినట్లు తెలిపారు. ఈ - క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తయిందని,ఇంకా నమోదు చేయించుకోని రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాల్లో ఈ - క్రాప్,ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం 14 శాతం లోపు ఉండాలని,ఇతర వ్యర్థ పదార్థాలు 1 శాతం, ఇతర పంట గింజలు 3 శాతం, దెబ్బతిన్న గింజలు 3 శాతం, పాక్షికంగా దెబ్బతిన్న గింజలు 4 శాతం,రంగు మారిన లేదా విరిగిన గింజలు 2 శాతం,పూర్తిగా తయారుకాని గింజలు 6 శాతం, పురుగుపట్టిన గింజలు 4 శాతం మించరాదని పేర్కొన్నారు. రైతులు తమ గోనసంచుల్లోనే పంటను నింపి,సొంత రవాణాతో డీసీఎంఎస్ కొనుగోలు సమయంలో ఆధార్‌కు లింక్ చేసిన బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరిగా తీసుకు రావాలని,దళారుల మోసాలకు గురికా కుండా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి రైతు వినియోగించుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శరత్ చంద్రవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ రామసూరారెడ్డి సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గవేంద్రారెడ్డి తొండూరు టిడిపి నాయకులు మిద్దె మురళి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కడప జిల్లా కార్యదర్శిగా కొలిశెట్టి రమణయ్య నియామకం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు బిజెపి పార్టీకి చేసిన సేవ లకు గుర్తింపుగా కడప జిల్లా బిజెపి కార్యదర్శి కొలిశెట్టి రమణయ్యను అధిష్టానం నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 1986వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీలో చేరినటువంటి కొలిశెట్టి రమణయ్య ఎన్నోసంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ ఎంతో మంది కార్యకర్తలకుఆదర్శవంతంగా ఎదిగిన వ్యక్తి. ఆయన హుందాత నం, మంచితనం, మానవత్వం కలిగిన వ్యక్తిగా పార్టీ సీనియర్ నాయకులుకీ ఎంతోకాలంగా పరిచయం ఉన్న కార్యకర్త. పార్టీ ఆదేశానుసారం పార్టీ కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యకర్తలందరిని ఉత్సాహపరచడం ఆయన నైజం. 40 ఏళ్ల రాజకీయ జీవితంలోఎక్కడ తడబడని వ్యక్తిత్వం. ఇటీవలఆంధ్రప్రదేశ్లోకూటమి ప్రభు త్వంప్రభుత్వాన్నిఏర్పాటు చేపట్టి నప్పటి నుండి ముఖ్యంగా బిజెపి అధిష్టానం సీనియర్ నాయకులను గుర్తించి వారికి కొన్ని కీలకమైన పదవులు ఇవ్వడం ప్రారంభించింది. దానిలో భాగంగా బద్వేల్ వాసి అయిన కొలిశెట్టి రమణయ్య ను పార్టీ అధిష్టానం గుర్తించి కడప జిల్లా బిజెపి కార్యదర్శిగా ఎన్నిక చేసింది. ఈ విషయంపై కొలిశెట్టి రమణయ్య స్పందిస్తూ నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో బిజెపి పార్టీ ఎదుగుదల కోసం పనిచేస్తూ వచ్చాను. జిల్లా కార్యదర్శిగా ప్రకటించడం వల్ల నా పైన మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీ స్టేట్ బిజెపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జీ, కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బిజెపి కార్యదర్శిగా ఎంపిక కావడం వల్ల బద్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## పులివెందుల శ్రీ రంగనాథ ఆలయానికి తోట పనిముట్లు అందజేసిన ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలో పురాతనమైన శ్రీ రంగనాథ స్వామి వారి ఆల యానికి డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్, సరస్వతీ దంపతులు దాదాపు 15 వేల రూపాయల విలువగల తోట పనిముట్లను ఆదివారం ఆలయానికి అందజేశారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వీటిని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి. రమణ లకు ఆయన అందజేశారు. గతంలో కూడా ఆయన ఆలయానికి సంబంధించి పరిశుభ్రత కార్యక్రమాల్లో దాదాపుగా అవసరమైన పురుగు మందులను పరిశుభ్రం చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ దంపతులకు ఆలయ చైర్మన్ ,ఈవోలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ పులివెందులలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి తాను ఒక భక్తుడిగా, సభ్యుడిగా నిరంతరం అభివృద్ధికి సహకరిస్తూ ఉంటామని పేర్కొన్నారు. ఈ ఆలయ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ రంగనాథ స్వామి ఆలయం శాశ్వత ఉభయదారుల ప్రతినిధులు, గుప్తా మెడికల్ స్టోర్ యజమాని మేడం దినేష్ కుమార్, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, ట్రస్ట్ సభ్యులు అలమూరు రమేష్, శ్రీ సాయి చైతన్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కరస్పాండెంట్ అరవీటి నారాయణరెడ్డి, ఆలయసిబ్బందిఆలయప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, పురుషోత్తం, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రణీత రాయలు, నిఖిల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపేందుకే హ్యాపీసండే

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యాపీ సండే కార్యక్రమం మదనపల్లె మెప్మా కార్యాలయంలో ఆదివారం ఘనంగాజరిగింది.మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యేఎం.షాజహాన్ బాషా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రతి రెండవ ఆదివారం రోజు హాస్టల్ విద్యార్థుల కోసం హ్యాపీ సండే కార్యక్ర మాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టారన్నారు. విద్యారంగంలో మంత్రి విప్లమాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ముందుగా విద్యార్థులకు హ్యాపీ సండే శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఒత్తిడి లేకుండా గడిపేందుకు ప్రభుత్వం ఈ హ్యాపీ సండే ప్రోగ్రాంను రూపొందిం చిందన్నారు.విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీయాలని, ప్రభు త్వం మీకు అన్నివసతులు కల్పిస్తోందని,వాటిని సద్వినియోగంచేసుకునిఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.ప్రమీల, మదనపల్లెడిఈ శ్రావణి,సిఓ,మెప్మా ఆర్పీలు,విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్‌బాలికలు ఎపిఎస్ డబ్ల్యూపిఆర్ఎస్ విద్యార్థులు,తెలుగుదేశంపార్టీనాయకులు బాల మాలిశేఖర్,జెసిబివేణు,డి.రమేష్ రెడ్డి,మంజు నాథ్ జాఫరున్నిషా,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# పుల్లంపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం




**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేటలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని పుష్పగిరి కంటి వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించగా, సుమారు 100 మంది తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.వైద్యుల పరిశీలన అనంతరం 30 మంది లబ్ధిదారులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే కంటి సమస్యలు తీవ్రంగా ఉన్న 8 మందిని శస్త్రచికిత్స నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించి అవసరమైన చికిత్స అందించే ఏర్పాట్లు చేశారు. శిబిరంలో పాల్గొన్న వైద్యులు కంటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, రోజువారీ జీవితంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.సంఘ అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు సహకరించిన పుష్పగిరి కంటి వైద్యశాల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దొంతు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విచ్చేసిన వారికి సలహాదారు దొంతు శివయ్య అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్లు సునీల్, జస్వంత్, ఆకాష్, క్యాంపు కోఆర్డినేటర్ మల్లికార్జున రెడ్డి,ఉపాధ్యక్షుడువహీద్,కోశాధికారి నరసింహులు, సభ్యులు మురళి, నాగార్జున, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.



# రాజంపేటలో ఉద్యమి సభ్యత్వం సన్నాహక సమావేశం




**రాజంపేట రూరల్ , మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో ఆదివారం జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీ నుంచి ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమం గురించి జనసేన సాధకులతో ఈ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క సాదక్ ఉత్సాహంగా సభ్యత్వాలు చేయించి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి అన్నారు. మెంబర్షిప్ టు లీడర్షిప్‌కు తొలిఅడుగు జనసేన ఉద్యమి సభ్యత్వం అన్నారు. మార్పు కాంక్షించే ప్రతి ఒక్కరికి నాయకత్వ అవకాశాలు కల్పించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. మార్పుకు ఉద్యమించే ప్రతి ఒక్కరిని జనసేన పార్టీ వేదిక మీదకి తీసుకురావాలన్నారు . ఈ కార్యక్రమంలో సాధక్ లు యల్లటూరు శివరామరాజు, రామా శ్రీనివాసులు, ఊటుకూరు గ్రామ పంచాయతీకి చెందిన జనసేన నాయకుడు పెడకాల సుధాకర్ రాయల్, పివిఆర్ కుమార్, పూల లక్ష్మీనరసయ్య, కొమ్మినేని సుబ్బరాయుడు, రెడ్డి రాణి, భారతాల ప్రశాంత్, పత్తి నారాయణ, గాజుల కులయప్ప , నారదాసు రామచంద్ర,గోపికృష్ణ, నాని , గాజుల మల్లికార్జున, చలపతి, సలీం, గుగ్గిళ్ళ వెంకటేష్ , తిప్పాయపల్లె ప్రశాంత్,కాయలనరేష్, మస్తాన్ రాయల్, పోకూరి నరేష్ , అమీర్, సారా రాజేష్, రాటాల రామయ్య, యమన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ

## అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ పార్టీలతో విస్తృత దాడులు



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప డి.ఎస్.పి ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోదాడులు నిర్వహించారు. డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ, పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, చట్టపరమైనచర్యలు తీసుకుంటు న్నారు.ఆదివారం పాత బస్సు స్టాండ్, రైల్వే స్టేషన్, ఎర్ర.ముక్క పల్లి, గుర్రాల గడ్డ, ప్రాంతం,పాత మునిసిపల్ ఆఫీస్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా పర్లపాడు గౌరి శంకర్ నియామకం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధికార ప్రతినిధిగా పర్లపాడు గౌరి శంకర్ నియమితులయ్యారు. గత 18 సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ పార్టీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా గౌరి శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 20 ఏళ్లుగా సామాన్య కార్యకర్త స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, రాబోయే రోజుల్లో కూడా పార్టీ గొంతుకగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు తన వంతు కృషిచేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గౌరి శంకర్ నియామకంపట్లపలువురుపార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కాగా తనను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా ప్రకటించిన జిల్లా అధ్యక్షులు జింగిటి వెంకట సుబ్బారెడ్డికి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, హెల్త్ మినిస్టర్ సత్య కుమార్‌కి, ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థాయి నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# తెట్టులో అత్యంత వైభవంగా శ్రీవాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

## – హాజరైన వాల్మీకి సంఘాల నాయకులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,తెట్టు గ్రామం నందు ఆదివారం రామాయణం సృష్టికర్త శ్రీ భగవాన్ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది.ఈ కార్యక్రమానికి పొదల నరసింహులు,అద్దాల నాగరాజు,నల్ల బోతుల సుదర్శన్ బాబు,గంపల గంగరాజు,నాగినేని గోవిందు,మేకల విజయ్ మోహన్,బొమ్మనపల్లి లక్ష్మన్న,పూలకుంట్ల హరి బాబు,వాల్మీకిపురం విష్ణు చైతన్య,శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి జీవితాన్ని రామాయణం రూపంలో రచించి వాల్మీకి మహర్షి తన జన్మను చరితాత్మకం చేసుకున్నారన్నారు.రామాయణం ఓ అద్భుత కావ్యమని కొనియాడారు.అటువంటి మహనీయుడి విగ్రహాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని కోరారు.వాల్మీకి మహర్షి స్ఫూర్తితో వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా విగ్రహ ప్రతిష్టకు హాజరైన సీనియర్ వాల్మీకి/బోయ సంఘ నాయకులను తెట్టు గ్రామ కులపెద్దలు మరియు తెట్టు చిన్నరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట జయప్రదం చేసిన నాయకులు,వాల్మీకి కుల బాంధవులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** వేరుశనగ పంటను అడవి పందుల నుండి రక్షించుకొనుటకు విద్యుత్ వైర్ తీసి ప్రమాదవశాత్తు అందులో తీసిన వ్యక్తి తగులుకొని చనిపోయిన సంఘటన చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ లోని అప్పయ్య గారి పల్లె కొత్త నాయనవారిపల్లెలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కొత్త నాయుని వారిపల్లికు చెందిన గురి గింజ కుంట రామప్ప నాయుడు కుమారుడు శివయ్య నాయుడు శనివారం రాత్రి సమయంలో వేరుశనగ పొలాన్ని అటవీ జంతువుల నుండి కాపాడుకునేందుకు విద్యుత్ వైర్ తీసి ప్రమాదవశాత్తు ఆ విద్యుత్ వైరుకు తగులుకొని అతనే చనిపోయాడు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ.. మండలంలో అటవీ జంతువుల నుండి పంటలను రక్షించుకోవడం కోసం విద్యుత్ వైర్లు తగిలించడం చట్టరీత్యా నేరమనీ, ఇలా విద్యుత్ వైర్లు తగిలించడం ఎవరికైనా తెలిస్తే తమ శాఖ అధికారులకు కానీ తమకు గానీ సమాచారం అందిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పంటల రక్షణ కోసం సోలార్ విద్యుత్ ను తమ పంట పొలంలో అమర్చుకొని రక్షించుకోవాలని సోలార్ విద్యుత్తుతో ఎలాంటి ప్రాణ నష్టం ఉండదని ఇలా విద్యుత్ వైర్లు తీసుకోవడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని దయవుంచి మండలంలో ఎవరు ఇలాంటి పనులు చేయవద్దని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థుల పరీక్షా విజయాల కోసం ప్రత్యేక ప్రార్థనలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుతూ నగరంలోని 48వ డివిజన్, కృపా కాలనీలో ఉన్న చర్చిలో 'న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్' అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. "విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా, దైవబలంతో ఏకాగ్రతతో చదివిమంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.సమాజంలో ఉన్నతమైన స్థితికి చేరుకుని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసంవారు పరీక్షల్లోఅద్భుతమైనవిజయం సాధించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలోపి.రవితేజ,పి.కీర్తన,రోజా,శాంతిరాజు,సరళ, నరసయ్య,అంజలి, దూపం పుల్లయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముస్లింలకు ఎంతో పవిత్రమైన స్థలం మక్కా నందు 1888 నవంబర్ 22వ తేదీన జన్మించారని,1958 ఫిబ్రవరి 22 ఆయన మరణించారని గౌస్ నగర్ టిడిపి మైనార్టీ నాయకులు అమానుల్లా షేక్ అన్నారు. ఆదివారం గౌస్ నగర్ నందు వారి కార్యాలయంలో ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారత దేశ స్వాతంత్ర పోరాటాలలో ఆయన ముఖ్య నాయకుడుగా పాత్ర పోషించారని కొనియాడారు.తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు విశేష సేవలందించారని గుర్తు చేశారు.దేశానికి ఆజాద్ అందించిన సేవలు అభినందనీయమన్నారు.వారి సేవలు భావి తరాలకు కూడా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవాసమితి అధినేత అబ్దుల్ రా యల్ షేక్ కరీముల్లా,రజాక్, మౌలా,భాష,తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పథకం..పేద కుటుంబాలకు సంజీవిని లాంటిది..

■ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.. ■ 25,88,098/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పథకం పేద కుటుంబాలకు సంజీవిని లాంటిది అత్యవసరాలలో ప్రధాన వాయువు అందించే పథకమో సీఎం రిలీఫ్ ఫండ్ అని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబద్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలుస్తూ, అత్యవసర వైద్య సహాయం అవసరమైన పలువురు లబ్ధిదారులకు మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ. 25,88,098/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎం ఫండ్ పొందిన లబ్ధిదారులతో మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ప్రాణాధా రమైన సహాయం అందుతోందని తెలిపారు. ముఖ్యంగా ఖరీదైన వైద్య చికిత్సలు అవసరమైన సమయంలో ఈసహాయనిధిలబ్ధిదారులకు ఊరట కలిగిస్తోందని, బద్వేల్ నియోజకవర్గం లోనూ ఈ పథకం ద్వారా ఎంతోమందిప్రయోజనంపొందడం ఆనందకరమని హర్షం వ్యక్తం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వంప్రజలకుఅండగా ఉంటుందనే నమ్మకాన్ని ఈ సహాయనిధి మరింత బలపరుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ఎప్పటికీ ముందుండి సేవలందిస్తామని వారికి తెలిపారు.

# కందుల భార్గవికి వైవీయూ పీహెచ్‌డీ



**పెండ్లిమర్రి ,మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రంలో కందుల భార్గవికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ ప్రదానం చేసింది. "ప్రాంతీయ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు కరువు గమనికలు మరియు వాతావరణ అనుసంధానాల ప్రభావాలపై స్థలకాల విశ్లేషణ"అనే శీర్షికతో ఆమె డాక్టరేట్ పరిశోధనను విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన సెమీ–అరిడ్ జోనల్ అట్మాస్ఫెరిక్ రీసెర్చ్ సెంటర్ (ఎస్ ఏఆర్ సి) లో ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి మార్గదర్శకత్వంలోనిర్వహించారు.ఈ పరిశోధనలో 1961 నుంచి 2021 వరకు దీర్ఘకాలిక కాలవ్యవధిలో రాయలసీమ ప్రాంతం, భారతదేశంలోని ఎండ, అర్ధ ఎండ ప్రాంతాలు, అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎండ ప్రాంతాల్లో కరువు మార్పులనుసమగ్ర శాస్త్రీయంగా విశ్లేషించారు. ఇందులో స్టాండర్డైజ్డ్ ప్రిసిపిటేషన్ ఇండెక్స్ (ఎస్పీఐ), స్టాండర్డైజ్డ్ ప్రిసిపిటేషన్ ఎవా పోట్రాన్స్పిరేషన్ ఇండెక్స్ (ఎస్పీఈఐ) వంటి ఆధునిక కరువు సూచికలతో పాటు ఎల్ నినోసదర్న్ ఆసిలేషన్ (ఈ ఎన్ ఎస్ ఓ), ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐ ఓ డి) వంటి ప్రధాన వాతావరణ ప్రభావక కారకాలను సమన్వయం చేశారు.దృఢమైన గణాంక పద్ధతులు, ధోరణి విశ్లేషణ (ట్రెండ్ అనాలిసిస్), వేవ్‌లెట్ ఆధారిత పద్ధతులను ఉపయోగించడం ద్వారా, ముఖ్యంగా అర్ధ ఎండ ప్రాంతాల్లో కరువుల సంఖ్య, వ్యవధి, తీవ్రత గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల ఆవిరీభవన అవసరం పెరగడం కరువు పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నదని ఈ పరిశోధన స్పష్టం చేసింది.సామాజిక ప్రాధాన్యం, ప్రయోజనాలు ఈ పరిశోధన ఫలితాలు ముఖ్యంగా కరువు ప్రభావిత ప్రాంతాల్లోసమాజానికి గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నాయి. కరువు ముందస్తు హెచ్చరిక వ్యవస్థల మెరుగుదల: ఈఎన్ఎస్ఓ, ఐఓడి,కరువుసంభవాలమధ్య ఉన్న ముందస్తు వెనుకటి సంబంధాలను గుర్తించడం ద్వారా, 612 నెలల ముందే కరువు అంచనా వేసే అవకాశం కల్పించి, సీజనల్ మరియు అంతర్వార్షిక కరువు అంచనాలను మరింత ఖచ్చితంగా చేస్తుంది.

# పేదల సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవిఅన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి మాట్లాడుతూపేదల కష్టాల్లో తోడుగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి . ఏం రిలీఫ్ పండ్లు చెక్కులు పంపిణీ చేశారు. పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతూ సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం శాసన మండలి సభ్యుల స్వగృహంలో నిర్వహించబడింది. మొత్తం52మంది లబ్ధిదారులకు రూ. 50,92,183/- విలువైన చెక్కులు అందజేయడం జరిగింది. వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం జీవనాధారంగా మారుతోంది. అని ఆమె అన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీసతీమణిఉమాదేవి మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితోకూటమిప్రభుత్వంప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ముఖ్యంగా పేదల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి వెంటనేసహాయంఅందించడమేమాలక్ష్యం. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

■ వైకాపా డ్రామాలను తిప్పి కొడదాం ■ తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**వీరబల్లి,మేజర్‌న్యూస్;** ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమపథంతో దిక్కుతోచకే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తుందని నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు. ఆదివారం నాడు వీరబల్లె మండలం,దిగువరాచపల్లె గ్రామం నందు పర్యటిస్తూ "తెలుగుదేశం పార్టీ – గ్రామసభ" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని,అప్పుడే పేదల ఆర్థిక ఉన్నతితోపాటు,రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలే పార్టీకి పునాదులని చమర్తి పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని చమర్తి సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు కార్యకర్తలు,అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దిగువపల్లి గ్రామంలో శ్రీ కొండ గంగమ్మ తల్లి జాతర విజయవంతం



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో శ్రీ కొండ గంగమ్మ తల్లి జాతరను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి 12.00 గంటల సమయంలో అమ్మవారికి సంప్రదాయ ప్రకారం రెండు దున్నపోతులను బలి ఇచ్చారు.ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థిస్తూ సాంప్రదాయ బలిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 120 మేకపోతులను పుట్టిళ్లుగా సమర్పించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శ్రీ కొండ గంగమ్మ తల్లి జాతరను నిర్వహించడం తమ ఆనవాయితీ అని, ఇలా చేయడం వల్ల గ్రామంలో శాంతి చేకూరి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని తమ విశ్వాసమని చెప్పారు.



# రైల్వే కోడూరులో బిఇడి విద్యార్థినీ సూసైడ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న రంగనాయకుల పేటలో బిఇడి చదువు తున్న విద్యార్థినీ ఆమంచి భార్గవి (24)ఆత్మ హత్య చేసుకొంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.మృతిరాలి తల్లి పద్మ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై లక్ష్మి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులివెందుల అర్బన్ సిఐ సీతారామరెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని క్రిస్టియన్ లైన్ ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో మహిళలపై ఇటీవల కాలంలో దొంగలు కొత్తగా బంగారు గొలుసులు మీద పాల్పడుతున్నారని మహిళలు మెడలో బంగారు వేసుకొని ఒంటరిగా వెళ్లకూడదన్నారు అలాగే బంగారం ఇంట్లో పెట్టుకుని వేరే ఊర్లకు వెళ్లడం కూడా మంచిది కాదన్నారు రాత్రిపూట పడుకునేటప్పుడు తాళాలు వేయకుండా అజాగ్రత్తగా ఉండడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎక్కడికైనా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. మీ దగ్గర బంగారం ఉంటే బ్యాంకు లాకర్లో గాని దాచుకోవాలన్నారు దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు కొత్తవారిని నమ్మకూడదన్నారు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం యువతకు స్ఫూర్తి

– బ్రిటిష్ వ్యతిరేక తొలి సాయుధ పోరాట యోధుడికి నివాళులు – జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్లో యువజన సర్వీసుల శాఖ మరియు జిల్లా పర్యాటక శాఖ వారి సంయుక్త అధ్వర్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ముఖ్య అతిథిగా మధుసూదన రావు పాల్గొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ 1846 సంవత్సరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కర్నూలు ప్రాంతంలో సాయుధ పోరాటం ప్రారంభించి స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది పలికిన తొలివీరులలో ఉయ్యాలవాడనరసింహారెడ్డిఒకరని తెలిపారు. దేశం కోసం తన ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు,దేశభక్తి భావం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తిని విస్తరింపజేయాలని ఆయన సూచించారు. ఉయ్యలవాడ నరసింహారెడ్డి 24 నవంబర్ 1806న కోయిలకుంట్ల తాలూకా రుపనగుడి గ్రామంలో జన్మించారని ఆయన అసలు పేరు మజ్జారి నరసింహారెడ్డి. ఒకప్పుడు గ్రామ పరిపాలన,భూవసూళ్లు మరియు స్థానిక భద్రత బాధ్యతలను నిర్వర్తించిన ఉయ్యాలవాడ పాలెగారు కుటుంబ వారసుడు. బ్రిటిష్ పాలన బలపడిన అనంతరం పాలెగాళ్ల వ్యవస్థను రద్దు చేయడంతో, ఆ కుటుంబం పరిపాలనా హక్కులు మరియు సామాజికప్రతిష్ఠను కోల్పోయింది. ఈ పరిణామాలు నరసింహారెడ్డిలో వలస పాలనపై తీవ్రమైన అసంతృప్తిని కలిగించాయి. ఈ తిరుగుబాటుకు సంబంధించి సుమారుగా 901 మందిపై కేసు పెట్టారు. వీరిలో 412 మందిపై నేరం రుజువు కాలేదు. 273 మందిని పూచికత్తుపై వదిలిపెట్టారు. విచారణ అనంతరం 112 మంది దోషులుగా నిర్ధారించబడ్డారు. కొందరికి ద్వీపాంతర శిక్ష పడింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మరణశిక్ష విధించబడింది. 22ఫిబ్రవరి 1847న కోయిల కుంట్లలో ప్రజల సమక్షంలో ఆయనకు ఉరిశిక్ష అమలుచేయబడింది. ప్రజల్లోభయాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో బ్రిటిష్ అధికారులు ఆయన తల మరియు అస్థిపంజరాన్ని కోయిల కుంట్ల కోటలో పంజరంలో వేలాడదీశారు. అవి 1877 వరకు అక్కడే ఉండడం ప్రజల మనసుల్లో లోతైన మానసిక ముద్ర వేసిందని వివరిస్తూ ఆయన సేవలకు గౌరవంగా కర్నూలు ఒర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా నామకరణం చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ అధికారి నాగభూషణం,యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బారావు,శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి,ఏపీ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన,యువజన సర్వీసుల శాఖ అన్నమయ్య జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నారాయణ,శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల విద్యార్థినీలు,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

- ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వవర్ధంతి వేడుకలు
- అఖిల భారత రెడ్డి సంఘము అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి
- రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు తెలుగు తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ఎదిరించి, వారికి ముచ్చెమటలు పట్టించిన మహా గొప్ప వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్న స్వాతంత్ర సమరయోధులు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహమునకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి మూడు చెరువుల నీళ్లు తాగించిన, స్వాతంత్ర సమరయోధులు, తెలుగుతొలి విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. తొలి స్వాతంత్ర ఉద్యమానికి 100 సంవత్సరాల ముందే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి, వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. ఈయన 1806 సంవత్సరం నవంబర్ 24వ తేదీన అప్పటి కడప జిల్లా కోయిలకుంట్లలో పెద్ద మల్లారెడ్డి దంపతులకు జన్మించారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసింహారెడ్డిని ఉరి తీసింది బ్రిటీష్ ప్రభుత్వం అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తలని కోయిలకుంట్లకోటలోఉరికొయ్యకు వేలాడదీశారని వారు గుర్తుచేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోఅఖిలభారతరెడ్డిసంఘం నాయకులు కోటా ఓబులరెడ్డి ( విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు ) ఏరువా సుబ్బరామిరెడ్డి, కుప్పన్నగారి నాగేంద్ర రెడ్డి, కోటా మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# ఆంగ్లేయులు వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు నరసింహారెడ్డి

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,రెడ్డి సంఘం నాయకుల ప్రశంసలు – వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఉయ్యాలవాడ వర్ధంతి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బ్రిటిష్ దుష్ట పాలనపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటం,సాహసం, స్ఫూర్తి,దేశ సేవ నేటికి ఆదర్శనీయమని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సీమలో సాయుధ పోరాటం చేసిన తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె టౌన్,అవెన్యూ రోడ్డు వైయస్సార్ సిపి కార్యాలయంలో మహా వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం ప్రముఖులు కనుగొండ మద్దిరెడ్డి,నాగభూషణం రెడ్డి,డైరీ దేచంద్రా రెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, రామమోహన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,శేషారెడ్డి తదితరులు హజరైనారు.



ఈ సందర్భంగా వైయస్సార్ సిపిసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన కొత్త భూసేకరణ విధానాలు, పాలెగాళ్ళ వ్యవస్థను రద్దుచేసి రైతులపై శిస్తు పేరుతో అధిక పన్నుల భారం వేయడంపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తీవ్రంగా పరిగణించి తిరుగుబాటు చేశారు. నాటి బ్రిటిష్ పాలకుల అణిచివేతను ఎదురించి,ఎదురొడ్డి నిలిచిన సాయుధ పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. నమ్మిన వారే నమ్మకద్రోహం,వెన్నుపోటు వల్ల బ్రిటిష్ వాళ్లకు చిక్కడం వారి ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజల్లో భయాందోళన కలిగించడానికి వేల మంది చూస్తుండగా బహిరంగ ఉరిశిక్ష విధించి ఆయన తలను 30 సంవత్సరాల పాటు ఉరి కొయ్యకు వేలాడ దీసారంటే బ్రిటిష్ వారిని ఎంత భయపెట్టారో తెలుస్తోందన్నారు. నరసింహారెడ్డి శౌర్యం,వీర పరాక్రమం తెల్ల దొరలపై ఆయన చేసిన సాహస పోరాటం తెలుగువారి చరిత్రలోసువర్ణాక్షరాలతోలిఖించబడిందని కొనియాడారు. నరసింహారెడ్డి మరణం తర్వాత ఆయన చేసినపోరాటంనేటికిస్ఫూర్తిగానిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పేరం రామ్మోహన్‌రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి, శేషారెడ్డి, ఆవుల మల్లికార్జున,చెన్నకృష్ణ,మహేష్ గ్రానైట్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ స్టేట్ మహిళా అధ్యక్షురాలుగా ఇసుక పాటి లక్ష్మినారాయణమ్మ



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలానికి చెందిన ఇసుక పాటి నారాయణమ్మ కు వైసీపీ స్టేట్ మహిళా అధ్యక్షురాలు పదవి వరించినందుకు రైల్వే కోడూరు వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ,రాష్ట్ర అధికారప్రతినిధి,ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాలతో స్టేట్‌మహిళఅధ్యక్షురాలుగాఎన్నికైనటువంటిఇసుకపాటి లక్ష్మి నారాయణమ్మను వైఎస్ఆర్సిపిజిల్లాయూత్ సెక్రెటరీదమ్ము రఘుకొరముట్ల శేఖర్‌జడ్పిటిసి పాలెం కోటరత్నమ్మ రాజాడివిరమణ సిద్దయ్యసత్రం కోటి నరేష్‌నాయుడుగాదెల కృష్ణయ్యతో పాటు వైఎస్ఆర్సిపిఅభిమానులుకార్యకర్తలు ఆధ్వర్యంలో ఇసుక పాటి లక్ష్మీనారాయణమ్మను ఘనంగాశాలువాలతో పూలమాలలతో సన్మానించారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్

– తహశీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు తాహసిల్దార్ కార్యాల యంలో నేడు 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు (ప్రజాసమస్యల పరిస్కార వేదిక )రెవెన్యూ క్లినిక్ నిర్వహించబడునని తహశీల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దువ్వూరు తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల స్థాయి అధికారులు అందరు పాల్గొంటారన్నారు. ప్రజలు పరి ష్కారంకోసంవినతులుతాహసిల్దార్‌కార్యాలయంలో సమర్పించ వచ్చు న్నారు. ప్రజల వినతులు జిల్లా కేంద్రంకు వెళ్ళకుండా రెవిన్యూ డివిజన్ అధికారి, కలెక్టరెట్ కు స్థానిక కార్యాలయం నుండే ఆన్లైన్లో నమోదు చేసి పంపడం జరుగుతుందన్నారు. కావున దువ్వూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంజీవరెడ్డి కోరారు.

# టిడిపి లీడర్ కుమార్తె ఓణీల ఫంక్షన్ కు హాజరైన టిడిపి నాయకులు

స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం లోని సిద్ధవటం టిడిపి లీడర్ వెంకటయ్య, కుమార్తె ఓణీల ఫంక్షన్, భాకరాపేట సిద్ధవటం రోడ్డులో గల ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ నూర్ భాషా/దూదేకుల కోపరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న ఇటువంటి సాంప్రదాయ ఫంక్షన్ ను ఎంతో ఘనంగా నిర్వహించిన టిడిపి లీడర్ వెంకటయ్యకి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వారి కుమార్తెకు మంచిభవిష్యత్తునుఇవ్వాలనిఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు సిద్ధవటం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు , సిద్ధవటం మాజీ ఏఎంసీ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా , సింగిల్ విండో డైరెక్టర్ బాల్ రెడ్డి , కో క్లస్టర్ శంకర్ రెడ్డి , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర ,మండల మహిళా అధ్యక్షురాలు కమాల్ బీ , నియోజకవర్గ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ , మాధవరం టిడిపి నాయకులు హరి, మాధవరం టిడిపి ప్రధాన కార్యదర్శి మామిళ్ళ మురలి రాయల్ పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు హిందూ వ్యతిరేకి-కరుడుగట్టిన హిందూ వాదిగా బిల్డప్

- వైయస్సార్, వైయస్ జగన్, భారతమ్మలను కడిగిన ముత్యాల్లా హిందువులు భావిస్తున్నారు
- అనుకున్నది ఒక్కటి అయింది మరొక్కటి బోల్తా కొట్టిందిరో బుల్ బుల్ పిట్ట
- కాంగ్రెస్ బిజెపిలతో పొత్తు పెట్టుకొని వైఎస్ జగన్‌ను విమర్శించడం లోకేష్ కే చెల్లు
- తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** తిరుమల వెంకటేశ్వర స్వామికి ఏడుకొండలు ఉండి తీరాల్సిందే అంటూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో తెచ్చి హిందువులమనోభావాలను, ఆత్మ గౌరవాన్ని కాపాడితే. ఆ జీవోలను రద్దు చేస్తానని ఎన్నికల ప్రచారంలో క్రైస్తవులకు మాట ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు హిందూ వ్యతిరేకతను మూటకట్టుకున్నారని అయినా తానేదో కరుడు గట్టిన హిందూ వాదిగా బిల్డప్ ఇస్తున్నారని వీటన్నిటిని స్వయంగా చూసిన కోట్లాదిమంది శ్రీవారిభక్తులు వీరిని చిత్కరిస్తున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన దువ్వూరులో ఆదివారం రెడ్యం వైసిపి నాయకులతో విలేకరులతో మాట్లాడుతూ తిరుమల వెంకన్నకు ఏడుకొండలు ఉండి తీరాల్సిందేనని జీవో నెంబర్ 746. హిందూ దేవాలయాల్లో, వాటిపరిసరాల్లో అన్యమత ప్రచారాలు చేయకూడదంటూ జీవో నెంబర్ 747ను వైయస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చి తిరుమల వెంకన్న పై తమకున్న ప్రేమాభిమానాల్ని చాటుకున్నారని ఆయన పేర్కొన్నారు. కానీ ఆ రెండు జీవోలను రద్దు చేసి తీరుతానని 2009 ఎన్నికల్లో క్రిస్టియన్లకు స్పష్టమైన హామీ ఇచ్చారని, శ్రీ వెంకటేశ్వరునికి భక్తి ఛానల్ అనవసరమని అసెంబ్లీ సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు చెప్పారని అయినా తానే కరుడుగట్టిన హిందూ వాదునని డప్పు కొట్టి చింతామణి శ్రీరంగ నీతులు చెబుతున్నారని, ఇలాంటివారు శ్రీవారి భక్తులుగా డ్రామాలాడడం ఏమిటని? ఆయన ఎద్దేవా చేశారు. వైయస్ జగన్ సతీమణి వైయస్ భారతమ్మ తిరుమల వెంకన్న లడ్డును తినకుండా పడేసిందని,వైయస్ జగన్ ఏనాడైనా కళ్ళకు అద్దుకొని తిరుమల వెంకన్న లడ్డును తిన్నారా? అంటూ టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు టిడిపి, కూటమినేతలు విషం చిమ్ముతున్నారని ఇది అవాస్తమని తేలిందని దీనిని కోట్లాదిమంది హిందువులు స్వయంగా చూశారన్నారు. దీంతో వైయస్సార్, వైయస్ జగన్, వైయస్ భారతమ్మలు కడిగిన ముత్యాల్లా తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని వారికి హిందువులంతా సంపూర్ణంగా, చిత్తశుద్ధితో మద్దతుదిస్తున్నారని ఆయన తెలిపారు. తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు, చేపనూనె, బాత్రూములు కడిగే కెమికల్స్ వాడారని దీని వెనుక వైఎస్ జగన్ ఉన్నారంటూ చంద్రబాబు, పవన్, లోకేష్ విషం కక్కారని కానీ, సిబిఐ ఆధ్వర్యంలోని సిట్ ఇది అవాస్తవమని తేల్చడంతో వైఎస్ జగన్ అండ్ కో నిప్పులాంటి మనుషులుగా మిగిలారని దాంతో అనుకున్నది ఒక్కటి, అయింది మరొక్కటి బోల్తా కొట్టిందిరో బుల్ బుల్ పిట్టలా కూటమినేతల పరిస్థితి తయారయ్యిందన్నారు. అయినా మళ్లీ చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డుపై ఏకసభ్య కమిటీని నియమించడం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని,ఆ కమిషన్ జగన్ వైసీపీ వారే తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు, చేపనూనె, బాత్రూములు కడిగే కెమికల్స్ కలిపారని తేలుస్తారని ఇందులో సందేహమే అక్కరలేదన్నారు. శ్రీవారితో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడలేదని కూటమినేతలు కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి బద్ద వ్యతిరేకులని వీరిద్దరితో పొత్తు పెట్టుకున్నా నారా లోకేష్ యూత్ కాంగ్రెస్ నిరసనలపై వైయస్ జగన్ ఆందోళన వ్యక్తం చేస్తే దానిని డ్రామా అనడం మొగుడ్ని కొట్టి మొగశాల ఎక్కినట్లు ఉందని ఆయన నిశితంగా విమర్శించారు. బద్ధ వ్యతిరేకులైన బిజెపి, కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం టిడిపి అవకాశ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తపరిచారు. వీరికి ప్రజలు గుణపాఠం చెబుతారని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ సీపీనేత, గుడిపాడు ఎంపీటీసీసభ్యులుగోపిరెడ్డిశ్రీనివాసులురెడ్డి, వైయస్సార్ సిపి నేత మున్నెల్లి సుబ్బయ్య పాల్గొన్నారు.

# నేడే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

- ఒక నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- జర జాగ్రత్త విద్యార్థులారా

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 23 సోమవారం నుండి రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇప్పటికే హాల్ టికెట్లు కూడా ఇంటర్ బోర్డు విడుదల చేసింది.పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయా జిల్లాల సంబంధిత అధికారులు తెలిపారు. 23 నుండి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.దీనిని దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతిస్తారు. సోమవారం నుంచి ఫస్ట్ ఇయర్ పరీక్షలు, మంగళవారం నుంచి సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు మొదలవుతాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం 10,57,312 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీటితోపాటు విద్యుత్, టాయిలెట్లు వంటి తదితర మౌలిక సదుపాయాలు విద్యార్థుల సౌకర్యార్థం కల్పించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి పిరంజిత్‌బాషా ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయనున్నట్లు వివరించారు.అలాగే పరీక్షలు మరింత పారదర్శంగా జరిగేందుకు పరీక్ష గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పటిష్ట నిఘాలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. మరోవైపు పరీక్షల పర్యవేక్షణకు జిల్లా పరీక్ష కమిటీలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు చేస్తాయని తెలిపారు. ఇంటర పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగను న్నాయి. మార్చి 3న జరగాల్సిన సెకండ్ ఇయర్ మ్యాథ్‌మెటిక్స్, సివిక్స్ పేపర్లు మార్చి 4కి, మార్చి 20న జరగాల్సిన ఫస్ట్ ఇయర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్ పేపర్లు మార్చి 21కి మార్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు గమనించాలని, తదనుగుణంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని ఇప్పటికే బోర్డు సూచించింది కూడా. మార్చి 3న హోలీ, మార్చి 20 రంజాన్ పండగ సెలవుల నేపథ్యంలో ఈ మార్పులు చేసింది. మిగిలిన పరీక్షలు యథాతథంగా గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి.పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదునపు బస్సు సర్వీసులు నడపనుంది. ఈ మేరకు ఆర్టీసీని కోరినట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేసింది. చివరి నిమిషంలో గందరగోళానికి గురికాకుండా గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. పరీక్షలకు సంబంధించి ఇతర సందేహాలు, సమస్యలకు 18004251531 టోల్ ఫ్రీ నంబర్ు ద్వారా విద్యార్థులు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

# ఆధునిక భారత విద్యావ్యవస్థకు బీజం వేసిన మహనీయుడు ఆజాద్

– సాహిత్య అకాడమీ ఏర్పాటులో ఆయన పాత్ర అజరామరం – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కె బాషా కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి,స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కెబాషాఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆధునిక భారత విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా అయన సేవలను స్మరించు కున్నారు. 1958ఫిబ్రవరి 22న ఆయన తుదిశ్వాస విడిచారని గుర్తు చేశారు.విద్యా వ్యవస్థ స్థాపనలో దేశంలో ఐఐటీలు,ఐఐఎస్సీ,యూజీసీ మరియు సాహిత్య అకాడమీల వంటి కీలక సంస్థల ఏర్పా టులో ఆయన పాత్ర అజరామర మన్నారు. ఖిలాఫత్ ఉద్యమాన్ని ముందుకు నడిపించడమే కాకుండా అలీఘర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి భారత స్వతంత్ర సంగ్రామంలో తనదైన ముద్రవేశారని కొనియాడారు.జాతీయ విద్యా దినోత్సవాన్ని ఆయన పుట్టిన రోజైన నవంబర్ 11న జరుపు కుంటామని గుర్తుచేశారు.హిందూ,ముస్లింల మతసామరస్యానికి నిలువుటద్దంగా నిలిచారన్నారు.



# బెటాలియన్‌లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ సమీపాన 11వ బెటాలియన్ నందు సోమవారం ఉదయం కమాండెంట్ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్‌లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహిం చడమైనది, ఈ కార్యక్రమంలో పి రాజశేఖర్, అసిస్టెంట్ కమాండెంట్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నవంబర్ 24, 1806న కర్నూలు జిల్లా రూపనగుడి గ్రామంలో మల్లారెడ్డి, సీతమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల జిల్లా(అప్పటి కర్నూలు)కోయిలకుంట్లప్రాంతానికి చెందిన పాలెగాడు.బ్రిటీష్ ఈస్ట్ ఇండియాకంపెనీపాలనకువ్యతిరేకంగా, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి పదేళ్ల ముందే తెలుగు నేలపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర్యసమరయోధుడుఆయన చేసినటువంటిత్యాగాలు చిరస్మరణీయం అనికొనియాడారు అతని యొక్కగొప్పతనముగురించి వివరించడం జరిగినది. ఈ యొక్క కార్యాక్రమములో బెటాలియన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# శ్రీ కాటమరాజు జయంతి వేడుకలలో పులివెందుల యాదవులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల లో శ్రీ కాటమరాజు జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈకార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోనియాదవ్‌సోదరులుపాల్గొన్నారుఈ సందర్భంగా పాల్గొన్నారు. భారతదేశంలోనే ప్రాచీన కాలంలో ఈ విలువలను ఆచరణలో పెట్టిన దూరదృష్టి కలిగిన రాజుగా కాటమరాజును ప్రస్తావించారు.నేటి తరానికి సస్టైనబుల్ డెవలప్మెంట్ అత్యవసర ఆలోచనగా మారిందని, వందల ఏళ్ల క్రితమే కాటమరాజు వంటి మహనీయులు ప్రతిపాదించిన ప్రకృతి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, సమతుల్య జీవన విధానం వంటి భావనలు నేటికీ సమకాలీనంగా ఉన్నాయని పేర్కొన్నారు. “ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశే తిష్ఠతి” అనే భారతీయ దార్శనిక భావాన్ని ఉటంకించారు. ప్రతి ప్రాణిలోనూ దైవత్వాన్నిదర్శించడమన సంస్కృతిలోని మహత్తర విలువ అని, కాటమరాజు వంటి దైవస్వరూప రాజులు తమ కాలంలో ఆచరించి చూపిన ఆ ఆలోచనలు నేటిసమాజానికిమార్గదర్శకమనిఅభిప్రాయపడ్డారు.అదేవిధంగా మరికొంత మంది ప్రముఖులు మాట్లాడుతూ కాటమరాజు ఆలోచనలు భావజాలాన్ని ప్రస్తుత తరం ఆచరణలో పెట్టాలని ఆకాంక్షిస్తూ సభను ముగించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజవర్గ యాదవ సోదరులు పాల్గొన్నారు



# అలుపెరగని పోరాట యోధుడు ఉయ్యాలవాడ



**కడప క్రైమ్ మేజర్ న్యూస్** :బ్రిటిష్ ఆగడాలకు ఎదురొడ్డి అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి అని ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య కొనియాడారు. ఆదివారం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోస్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా కడప జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన మరణంతో ముగిసింది. రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారు. అట్లాంటి వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకడు. కంపెనీ దొరతనాన్ని ఎదిరించి వీరమరణం పొందాడు అని అన్నారు.18వ శతాబ్దపు తొలిదినాల్లో రాయలసీమలో పాలెగాళ్ళ వ్యవస్థ ఉండేది.కడప జిల్లాలోనే 80 మంది పాలెగాళ్ళుండేవారు. నిజాము నవాబు రాయలసీమ ప్రాంతాలను బ్రిటిషు వారికి అప్పగించడంతో పాలెగాళ్ళు బ్రిటిషు ప్రభుత్వం అధికారంలోకి వచ్చారు. బ్రిటిషు ప్రభుత్వం ఆస్తులు, మాన్యాలపై కన్నేసి, వాటిని ఆక్రమించుకునే ఉద్దేశంతో, వారి అధికారాలకు కోత విధిస్తూ పాలెగాళ్ళ వ్యవస్థను రద్దుచేసి, వారికి నెలవారీ భరణాల ఏర్పాటు చేసింది. ఉయ్యాలవాడ గ్రామం ఇప్పటి కర్నూలు జిల్లాలో ఉంది. ఉయ్యాలవాడకు పాలెగాడుగా నరసింహారెడ్డి తండ్రి పెదమల్లారెడ్డి ఉండేవాడు. నరసింహారెడ్డి తాతగారు, నొస్సం జమీదారు చెంచుమల్ల జయరామిరెడ్డి నిస్సంతు కావడంతో నరసింహారెడ్డిని దత్తత తీసుకున్నాడు. తండ్రి తరపున నెలకు 11 రూపాయల, 10 అణాల, 8 పైసలు భరణంగా వచ్చేది. అయితే తాతగారైన, జయరామిరెడ్డి నిస్సంతుగా మరణించాడనే నెపంతో అతనికి ఇస్తూ వచ్చిన భరణాన్ని మరణంతో రద్దుచేసింది బ్రిటిషు ప్రభుత్వం.నరసింహారెడ్డి కర్నూలు జిల్లాలోని రూపనగుడి గ్రామములో జన్మించి, ఉయ్యాలవాడలో పెరిగి పెద్దవాడయ్యాడని జానపద వీరగాథల వలన తెలుస్తుంది. ఇతను కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి జిల్లాలలో 66 గ్రామాలకు అధిపతి. రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పులూరు, గుళ్లదుర్తి, కొత్తకోట మొదలైన గ్రామాలలో ఇతను నిర్మించిన కోటలు, నగరులు ఈనాటికీ ఉన్నాయని తెలిపారు. నరసింహారెడ్డి తల్లి నీలమ్మ ఉయ్యాలవాడ నగరికాపు పెదమల్లారెడ్డి రెండవ భార్య. ఈమె నొస్సం జమీందారు చెంచుమల్ల జయరామిరెడ్డి చిన్న కుమార్తె. నరసింహారెడ్డికి ముగ్గురు భార్యలు. మొదటి భార్య సిద్దమ్మ వలన కొడుకు దొరసుబ్బయ్య జన్మించాడు. రెండవ భార్య పేరమ్మ వలన ఒక కుమార్తె, మూడవ భార్య ఓబులమ్మ వలన ఇద్దరు కుమారులు జన్మించారు.నరసింహారెడ్డి దగ్గర ఓబళాచార్యుడు అనే ఆస్థానకవి ఉండేవాడు. కర్నూలు ప్రాంతంలో ప్రసిద్ధికెక్కిన కృష్టిపాటి వేంకటకవికవితో ఓబళాచార్యునికి నశ్యం పై సంభాషణాత్మకంగా జరిగిన రెండు పద్యాలను వేటూరి ప్రభాకరశాస్త్రి తమ చాటుపద్యమణిమంజరిలో ప్రస్తావించాడు. ఒకానొక సమయంలో వేంకటసుబ్బయ్య కవి నరసింహారెడ్డి ఆస్థానానికి రాగా, రెడ్డి అతనిని సత్కరించి, కావ్యగానం ఒనర్చవలసిందిగా ప్రార్థించాడు.తిరుగుబాటు ప్రారంభం 1846 జూన్‌లో నరసింహారెడ్డి తన నెలసరి భరణం కొరకు అనుచరుణ్ణి కోయిలకుంట్ల ఖజానాకు పంపగా, అక్కడి తహసిల్దార్, ఆ వ్యక్తిని తిట్టి, నరసింహారెడ్డి వస్తేనే ఇస్తాను పొమ్మనడంతో రెడ్డి తిరుగుబాటు మొదలైంది. నరసింహారెడ్డి తాతయ్య జయరామిరెడ్డి కాలములోనే అనగా క్రీ.శ.1800లోనే అంగ్లేయులు నొస్సం సంస్థానమును లోబరుచొకొని, ఈ రాజవంశానికి నెలకు 11 రూపాయలు భరణం ఏర్పాటు చేసారు. సా.శ. 1845 వరకు ఈ భరణం నరసింహారెడ్డికి చెల్లించడం జరిగింది. ఆసంవత్సరం నరసింహారెడ్డి తనకు రావలసిన భరణం కొరకై కోయిలకుంట్ల తహసిల్దారుకు తన భటునుని కొందరు భటునుని కాక తన కొడుకు దొరసుబ్బయ్యను పంపాడని చెబుతారు పంపాడు. ఆ తహసిల్దారు అది ఇవ్వకుండా నరసింహారెడ్డి పై దుర్భాషలాడాడు. ఆ భటుడు ఉయ్యాలవాడకు పోయి జరిగిన విషయం తెలిపాడు. అది విన్న నరసింహారెడ్డి అటువంటి అవమానం భరించటం కంటే చావే మేలు అని తలిచాడు. అదే భటునితో నేనే వస్తానని తహసిల్దారుకు కబురుపంపాడు.మాన్యాలు పోగొట్టుకున్న ఇతర కట్టుబడి దారులు రెడ్డి నాయకత్వంలో చేరారు. వనపర్తి, మునగాల, జటప్రోలు, పెనుగొండ, అవుకు జమీందార్లు, హైదరాబాదుకు చెందిన సలాం ఖాన్, కర్నూలుకు చెందిన పాపాఖాన్, కొందరు బోయలు, చెంచులు కూడా నరసింహారెడ్డితో చేరినవారిలో ఉన్నారు.1846 జూలై 10 న రెడ్డి 500 మంది బోయసైన్యమును తీసుకొని, పట్టపగలు కోయిలకుంట్ల పట్టణముపై దండెత్తాడు. తహసీల్దారుని పట్టి, తలను నరికి, ధనాగారములో ఉన్న బొదెలవాడు హరిసింగు ను చంపి, దానిని దోచుకొని, కచ్చేరీ అంతటినీ దగ్ధం చేసి తహసిల్దారు శిరస్సును, హర్సింగు శిరస్సును తెచ్చి నొస్సం దగ్గరనున్న నయనాలప్ప కొండ లో గల ఒక శివాలయం గుహలో దాచాడు. కడపలో ఉన్న కలెక్టరకు, పోలీసు సూపరిండెంటుకు ఈ హత్యా విషయం తెలిసి, అన్వేషణ ప్రారంభించారు. వారు రెడ్డిని ప్రశ్నించగా రెడ్డి తనకేమీ తెలియదని తెలుపగా, బహుశ ఔకరాజగు నంద్యాల నారాయణరాజును, వారి బంధువు నంద్యాల వెంకట రమణరాజును బంధించి కారాగారములో ఉంచారు.అ ఓపరాధ పరిశోధకులు తరువాత శివాలయములో ఉన్న శిరస్సులను కొనుగొన్నారు. రెడ్డి గారి అనుచరులగు గోసాయి వెంకన్న, ఒడ్డె ఓబన్న అనువారిని బంధించి నిజానిజాలను తేల్చారు.బ్రిటిషు ప్రభుత్వం రెడ్డిని పట్టుకోవడానికి సైన్యాన్ని దింపింది. కెప్టెన్ నాట్, కెప్టెన్ వాట్సన్‌ల నాయకత్వాల్లో వచ్చిన దళాలు రెడ్డిని పట్టుకోలేక వెనుదిరిగాయి. రెడ్డిని పట్టి ఇచ్చినవారికి వేయిరూపాయల బహుమానాన్ని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించింది. అటుపై, నరసింహారెడ్డి వేల కొలది సైన్యములను సమకూర్చుకొని గిద్దలూరు దగ్గర వాట్సన్ తో ఘోర యుద్ధం చేసాడు. సైన్యాన్నంతటినీ నష్టపోయిన రెడ్డి,నల్లమలకొండలలోనికి తప్పించుకొని పారిపోయాడు. ఆంగ్లేయులు ఆతనిని కనిపెట్టటానికి ప్రయత్నాలు చేశారు, కాని ఫలించలేదు. తరువాత జూలై 23న మరలా కెప్టెన్ వాట్సన్ నాయకత్వంలో వచ్చి గిద్దలూరు వద్ద విడిది చేసి ఉండగా, అర్ధరాత్రి రెడ్డి, తన సైన్యంతో విరుచుకుపడి బ్రిటిషు సైన్యాన్ని పారద్రోలాడు. నరసింహారెడ్డి కుటుంబాన్ని పట్టుకుని కడపలో ఖైదుచేసింది ప్రభుత్వం. వారిని విడిపించుకునేందుకు కడప చేరాడు రెడ్డి. 1846 అక్టోబర్ 6న నల్లమల కొండల్లోని పేరుసోమల వద్దగల జగన్నాథాలయంలో ఉన్నాడని తెలుసుకున్న కడప యాక్టింగ్ కలెక్టర్ కాక్రేన్ సైన్యంతో ముట్టడించదలచాడు. నరసింహారెడ్డివద్దఒకవంటమనిషి ఉండెడెది. బ్రిటీషువారు ఆమెకు లంచమిచ్చి నరసింహారెడ్డిని పట్టుకొన్నారు. ఆవంట మనిషి నరసింహారెడ్డికి విపరీతముగా సారాయి పట్టించి ఆతని తుపాకీలో నీళ్ళు పోసి ఉంచినదట. ఆసమయములో నరసింహారెడ్డిని బంధించి కోయిలకుంట్ల కు తెచ్చారు.వీరమరణం పొందిన నరసింహారెడ్డితో పాటు 901 మందిపై కేసు పెట్టారు. వీరిలో 412 మందిపై నేరం రుజువు కాలేదు. 273 మందిని పూచీకత్తుపై వదిలిపెట్టారు. 112 మందికి 14 నుంచి 5 ఏళ్ళ దాకా శిక్షలు పడ్డాయి. కొందరికి ద్వీపాంతర శిక్ష పడింది. వారిలో ఔకు రాజు తమ్ముడొకడు. కడప స్పెషల్ కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు.1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు.అనంతరం ఉయ్యాలవాడ మృతికి సంతాప సూచకంగా పోలీసు అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



– ఆమరణ నిరాహార దీక్షలకు యుటిఎఫ్ సంఘీభావం

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. ఆదివారం ఉదయం కడప కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులకు యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ అకారణంగా విధుల నుండి తొలగింపబడిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,60 సంవత్సరముల వయస్సుపైబడిన వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పించాలని,ఆప్కాస్ ఉద్యోగులకు ఉద్యోగభద్రతతోపాటుకనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత నెలలో 23 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు కొనసా గించారని, ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో గత మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షలో చేస్తున్నారని తెలిపారు.ఈ ఆమరణ నిరాహార దీక్షల్లో ఒక మున్సిపల్ కార్మికురాలు తీవ్ర అనారోగ్యానికి గురైన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సబబు కాదని, నగరాన్ని సుందరీకరించడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికుల పట్ల కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు వివక్షను చూపడం సరికాదని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ వారి వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలో కుర్రా చెన్నయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఏవియేషన్ మినిస్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ మినిస్టర్ కింజరాపు రామ్మోహన్ నాయుడును తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.ఆమెను గుర్తించిన ఆయన యోగక్షేమాలను అడిగి అప్యాయంగా పలకరించి , చాలా రోజుల తర్వాత కనిపిస్తున్నావు, ఎలా ఉన్నావమ్మ అడిగి అప్యాయంగా పలకరించారు.ఆయన న్యాయకత్వంలో కార్యకర్తలు మీద ఉన్న ఆత్మీయత , సానుభూతి, చిరునవ్వు పలికిరిస్తున్నాడని ఇది గొప్ప నాయకుడు లక్ష్యం అని కొనియాడారు.ఆయనకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగంతో పాటు భారీ ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తరలివచ్చారు.



# శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

– ప్రభుత్వ అనుమతి మంజూరు – ఏవో బి.అరవింద నాయక్ వెల్లడి

**పెండ్లిమర్రి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెల్లటూరు గ్రామం డి సి ఎం ఎస్ కేంద్రం వద్ద సెనగలు కొనుగోలు చేయుటకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని మండల వ్యవసాయ అధికారి అరవింద్ నాయక్ తెలిపారు.. కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించి క్వింటాలుకు 585 కనీస మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్లో సుమారుగా 3,345 ఎకరాలు సెనగ పంటను మండలంలోని 960 మంది రైతులు సాగు చేశారని దానికి సంబంధించి ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి చేశామని, ఇంకా కూడా ఎవరైనా ఈ క్రాప్ చేయించని రైతులు ఉంటే సోమ, మంగళ వారాల్లో చేయించుకోవాలని తెలియజేశారు. రైతులు తాము సాగు చేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకుని ,ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణంలో అయినటువంటి 1.తేమ శాతం – 14%2.ఇతర వ్యర్థ పదార్థాలు– 1% 3.ఇతర పంట గింజలు– 3% 4.దెబ్బతిన్న గింజలు– 3% 5.పాక్షికంగా దెబ్బతిన్న గింజలు–4%6.రంగు మారిన / విరిగిన గింజలు –2%7.పూర్తిగా తయారు కాని గింజలు – 6% 8.పురుగుపట్టిన గింజలు – 4%.సరి చూసుకొని తమ గోనె సంచులలో మరియు తమ సొంతట్రాన్స్పోర్ట్‌తో డీ.సీ.ఎం.ఎస్ వెల్లటూరు కేంద్రానికి తీసుకొని వచ్చిన ఎడల మార్కెట్ అధికారులు నాణ్యత ప్రమాణాలు చేసుకుని రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తారు. రైతులు పైన చెప్పిన అంశాలు పాటించి తమ యొక్క ఆధార్ లింకు చేసిన బ్యాంక్ ఖాతాని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు రావాల్సిందిగా తెలియజేశారు. కావున రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఇన్చార్జ్ నరసింహా రెడ్డి ,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## నూతన టిడిపి జిల్లా కార్యాలయం భూమిపూజలో పాల్గొన్న జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మిద్దె. మురళి

పులివెందుల మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నారా లోకేష్ ఆదేశాల మేరకు కడప జిల్లా లో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ ఇది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు కార్యకర్తలకు బలంగాఅండదండగా ఉండాలంటే జిల్లాలో కార్యాలయం ఉండాలని జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి కార్యకర్తలకు టిడిపి కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలు ఉంటే ఏడు నియోజకవర్గాల ప్రజలకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గాని ఎస్పీ కార్యాలయంలో గాని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకొని ప్రతి కార్యకర్తకు సంక్షేమం కొరకు అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపేష్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు టిడిపి కుటుంబ సభ్యులు ఎస్సీ సెల్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎల్లమ్మ తిరుణాల మహోత్సవం



సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టిపల్లెలో వెలసి ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో భాగంగా సోమవారం నుండి బుధవారం వరకు అంగరంగ వైభవంగా జరుగుతుంది.

సోమవారం ప్రతేక పూజలు, అంకురార్పణ, అమ్మవారి ఊరేగింపు, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు,అలాగే మంగళవారం అమ్మవారికి మంగళ వాయిద్యాలతో, అభిషేకాలు, పుట్టబంగారు తెచ్చుట, పొంగుబాలు కార్యక్రమం,సాయంత్రం చెక్కభజన, మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు, అలాగే బుధవారం ఎల్లమ్మ తల్లికి అభిషేకాలు,హోమాలు,మహా మంగళ హారతి,సాయంత్రం అన్నదాన కార్యక్రమం,రాత్రికి శ్రీ ఎల్లమ్మ తల్లి కథ,అంగరంగ వైభవంగా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో, డప్పు వాయిద్యాలతో, మేళ తాళాలతో, బాణాసంచాలతో, చాందిని బండ్లు కట్టి, మొక్కులుతీర్చుకుంటారు. ఎల్లమ్మ తల్లి గ్రామోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాల రథంపై గ్రామ దేవతను ఊరేగింపు,గురువారం ఎల్లమ్మ తల్లికి బోనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పురుం వెంకటరమణ,పురుం వెంకట నాగయ్య,కుటుంబ సభ్యులు,చెన్నంశెట్టిపల్లె గ్రామ ప్రజలు తెలిపారు.

## లంకమల క్షేత్రంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రమదానం..

బద్వేలు మేజర్ న్యూస్.. బద్వేలు పట్టణానికి చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం లంకమల అటవీ ప్రాంతంలోని ఆలయ ప్రాంగణంలో 'స్వచ్ఛ భారత్ – ఆలయ శుద్ధి' కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 'మానవ సేవయే మాధవ సేవ' అన్న దివ్య సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమితి సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలోని ఆలయాల పవిత్రతను కాపాడటంతో పాటు, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణంలో దైవదర్శనం కలిగేలా చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు. సమితి సభ్యులు, సేవాదళ్ యువత కలిసి ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, ఎండుటాకులను మరియు పిచ్చి మొక్కలను తొలగించి



ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అడవిలో ప్లాస్టిక్ వాడకం వల్ల వన్యప్రాణులకు కలిగే నష్టాన్ని వివరిస్తూ, భక్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్, సేవాదళ్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో సాయి భక్తులు పాల్గొని తమ శ్రమదానాన్ని అందించారు.

# ఘనంగా టిడిపి నేత అమరనాథ్ గృహప్రవేశ మహోత్సవం

## – పెద్దఎత్తున హాజరైన కూటమి నాయకులు,కార్యకర్తలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నేత కోడిగుండ్ల అమరనాథ్ అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లె పట్టణం,దేవతా నగర్ నందు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి,జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,జనసేన రాయలసీమ జిల్లాల కో – కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు మిట్టా వంశీకృష్ణ,బిజెపి యువ నాయకులు శ్రీకాంత్,అడపా సురేంద్ర,బండి మనోహర్,బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్,జనసేన జిల్లా నాయకులు రాయల్ గణి,విక్రమ్ తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా నూతన గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో వారు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరనాథ్ నూతన గృహం ఎంతో అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు.కూటమి నాయకులతో ఆయన మంచి



సత్సంబంధాలు కలిగి అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు.నూతనంగా ఏర్పాటైన మదనపల్లి జిల్లాలో కూటమి బలోపేతానికి ఆయన సేవలు ఎంతో అవసరమన్నారు.తెలుగుదేశం పార్టీలో బలమైన నేతగా ఎదుగుతున్న అమరనాథ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం అతిథులకు విందు భోజనం వడ్డించారు.

# ఘనంగా రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక రోటరీ కంటి ఆసుపత్రి సభా భవనంలో ఆదివారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ ఆఫ్ ట్రీ అనే అంశంపై 8,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించగా, డ్రాయింగ్ కాంపిటీషన్ లో 300 మంది పైగా విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారని 8వ తరగతి విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో జి వాసిని గీతాంజలి స్కూల్ ఎస్ పరహన ఇస్లామిక్ స్కూల్ రిజ్వానా జీవనజ్యోతి స్కూల్ విద్యార్థులు 9వ తరగతి విభాగంలో కేవీ మహీధర్ రెడ్డి టీవిఆర్ హైస్కూల్ ఎస్ కాజా మహమ్మద్ అలీ ఎస్వీబీ గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ విజేతలుగా నిలిచి నగదు జ్ఞాపిక ప్రశంస పత్రాలను 100 మంది పైగా విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు కొవ్వూరు రమేష్ రెడ్డి జి శ్రీధర శర్మల సహకారంతో అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ రొటేరియన్ బేపారి జాకీర్ అహ్మద్ భోజన వసతిని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి యు విభూ కృష్ణ ఐపీఎస్ వారి సతీమణి జంగారెడ్డిగూడెం ఎస్టిపిఓ సుస్మిత రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు నిరంతరం అంకితభావంతో చదివి పెద్దల గురువుల తల్లిదండ్రుల మార్గదర్శనంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. సృష్టిలోని సమస్త జీవరాశికి మూలాధారం జీవనాధారమైన చెట్టు పైన లైఫ్ ఆఫ్ ట్రీ అనే థీమ్ డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వివరించారు. 300 మంది పైగా విద్యార్థులు




పోటీలలో పాల్గొని మీ ప్రతిభను కనబరిచి పెయింటింగ్ వేయడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా హాజరైన పినాకిని జోన్ 3 అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డి రోటరీ కంటి ఆసుపత్రి ప్రెసిడెంట్ ప్రభు క్యాంపు కన్వీనర్ కొవ్వూరు రమేష్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఎస్ ఇమాము హుస్సేన్ ప్రత్యేక అతిథులుగా హాజరైన భయపు రెడ్డి బాల సుబ్బారెడ్డి బి రాజారావు బేపారి జాకీర్ అహ్మద్ గండ్లూరు శ్రీధర్ శర్మ మహమ్మద్ అయూబ్ ఖాన్ రోటరీ క్లబ్ సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ మాస్టర్ ఆఫ్ శర్మని దొంతు బాలాజీ న్యాయనిర్ణేతలు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర రెడ్డి వై గోపీనాథ్ రెడ్డి డ్రాయింగ్ మాస్టర్స్ సానాల ఫణీంద్ర కుమార్ జిల్లెల్ల ఆనంద క్రిష్ రెడ్డి రొటేరియన్స్ తిరుమల బాల సూర్యారావు కే మల్లికార్జున పాలగిరి ఖాదర్ భాష ఫర్హాన్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు 400 పైగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### – ఇద్దరికి తీవ్ర గాయాలు

సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లె – రాయచోటి రోడ్డు మార్గంలో రాచం వాండ్ల పల్లి సమీపంలోని అడవిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు .. సుండుపల్లె నుండి బొలెరో టెంపో రాయచోటికి వెళ్తుండగా రాయచోటి నుండి ద్విచక్ర వాహనంలో భవన నిర్మాణ కార్మికులు సుండు పల్లెకు వస్తుండగా ఇరు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో విశ్వనాథ్ (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. షేక్ షా ( 27 ) మరియు నాగూర్ (25) లకు తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మాజీ మంత్రి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

మైదుకూరు మేజర్ న్యూస్: మాజీ మంత్రి వర్యులు డాక్టర్ డి.యల్ రవీంద్రారెడ్డి సుభద్రమ్మ ల 53వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసారు. మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో నిరాశ్రయులకు, యాచకులకు, సాధువులకు అల్పాహారం, నీళ్ల బాటిల్ లను పంపిణీ చేసారు. ఖాజీపేట మండలంలోని ములపాక సమీపంలో ఉన్న పూణీత లారెన్స్ వృద్ధాశ్రమం లో ఆదివారం మధ్యాహ్నం మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.యల్ యువసేన సభ్యుడు కోటయ్యగారి గురు మోహన్ నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుమోహన్, ఆకుల శివ, నేస్తం సేవా సంస్థ సభ్యులు కొండారెడ్డి, ఉపేంద్ర చెన్నకేశవ రెడ్డి, దర్బార్ వల్లి పాల్గొన్నారు.



## టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా జే.శివకుమార్ ఏకగ్రీవం

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా తంబళ్లపల్లె మోడల్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్ జే.శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికపై జే.శివకుమార్ మాట్లాడుతూ నాకు సహకరించిన ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, విద్యార్థుల విద్య తోపాటు మౌలిక సదుపాయాల కల్పన లో రాజీ పడకుండా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి వారధిగా నిలిచి ఉపాధ్యాయుల సహాయ, సహకారాలతో అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జే. శివ కుమార్ ను స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా,పాఠశాల ఎస్.ఓ హేమంత్ కుమార్, ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, పాఠశాల అధ్యాపకులు, మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తర్వాత రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘ పదవి పొందడం జే.శివకుమార్ పనితీరు, అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు.

## నేడు బద్వేల్ రెవెన్యూ క్లినిక్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### మండల రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు..



బద్వేల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ను సోమవారం బద్వేల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల ప్రజలు రెవెన్యూ సమస్యల పరంగా సతమవుతున్న బాధితులకు ఈ రెవెన్యూ క్లినిక్ ఎంతో ఉపయోగపడుతుందని బద్వేల్ రెవెన్యూ మండల అధికారి ఉదయ భాస్కర్ రాజు తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో అన్ని శాఖల సంబంధిత అధికారులు పాల్గొంటారని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు క్లినిక్ ద్వారా తమ సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందని కాబట్టి ప్రజలు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో పాల్గొని తమ తమ సమస్యలు పరిష్కరించు కునేందుకు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా బద్వేల్ మండల ప్రజలను ఆహ్వానం పలుకుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## నిస్వార్థ సేవలకు డాక్టర్ స్వాతికి లభించిన విశిష్ట గౌరవం

### – సర్ సి.వి రామన్ ఉగాది పురస్కారం ప్రదానం

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : సమాజసేవ కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్న ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణికి విశిష్ట గౌరవం లభించింది.ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సర్ సివి రామన్ ఉగాది పురస్కారాల వేడుక అట్టహాసంగా జరిగింది.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం ధాత్రి ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు ఆనందానిలయాన్ని,పేద విద్యార్థులకు 32 ఉచిత ట్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు మారెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ అవార్డుని సర్ సివిరామన్ అకాడమీ అంబికా దర్బార్ బత్తి అధినేత అంబికా కృష్ణ ,శ్రీ చాముండేశ్వరి మహర్షి పీఠాధిపతులు చేతుల మీదుగా డాక్టర్ స్వాతి చక్రపాణికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ పురస్కారం దక్కడం వెనుక తనతోపాటు ధాత్రి బృందం మరియు అందరి సమష్టి కృషి ఉందన్నారు.ఈ అవార్డు ప్రజలకు మరింత సేవచేయాలన్న బాధ్యత పెంచిందని స్పష్టం చేశారు.ఇదే స్ఫూర్తితో పనిచేసే ధాత్రి ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ఆమె వెల్లడించారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.సర్ సివి రామన్ అకాడమీ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సాంబశివ,మహేంద్రవాడ వెంకటేశ్వరలు తదితరులు పాల్గొన్నారు.



# దేహమే దేవాలయం.. ఆత్మీయే దైవం..

**చిట్వేల్, మేజర్ న్యూస్;** శివాలయంలో శివనామస్మరణతో చిట్వేలి మేజర్ న్యూస్..దేహమే దేవాలయం ఆత్మీయే దైవము అని అందులోని జీవుడే సనాతుడైన భగవంతుడు అని ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంకట శివ సాయిరాం, ఏబీఎన్ ప్రసాద్ రంగారెడ్డి లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక శివాలయం నందు ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు ధార్మిక విద్యా కార్యక్రమంలో భాగంగాపిల్లలకు బుద్ధి బలాన్ని పెంచేటటువంటి సర్వగాయత్రి మంత్ర జపసాధన, సరస్వతి మమస్తుభ్యం లాంటి శ్లోకాలు అబ్యాసనం,శ్రీ రామాయణాధ్యయనం భక్తి గీతాల అబ్యాసం ఆరోగ్యాన్ని పెంచే యోగాసనాల అబ్యాసం,ఆరోగ్యంతో కూడినటువంటి మంచి సంస్కారాలు నేర్పించారు. సంస్కారం ధర్మయొక్క గొప్పతనాలను పిల్లలకు అనంతరం పిల్లలకు ప్రసాదాలు అందించారూ. వందమంది పిల్లలు వివిధ ప్రాంతాల నుండి



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటశివ, సాయిరాం, సునీల్, సమరతపౌండేషన్ సభ్యులు సుబ్బారాయుడు ఆచారి, ఉపాధ్యాయులు ఏబీన్. ప్రసాద్, రంగారెడ్డి, చలమారెడ్డి,శివాలయం అర్చకులుసురేంద్ర శర్మ, పవనశర్మ పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్రా కులస్థుల కళ్యాణ మండపంను పరిశీలించిన గౌరవ అధ్యక్షులు వేముల ఎంపీపీ

### – మార్చి 8న కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి నలుమూల నుంచి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలి : గౌరవ అధ్యక్షులు వేముల ఎంపీపీ




పులివెందుల మేజర్ న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మం గారి మఠం నందు పట్రా కులస్తులు ఆద్వర్యం లో నూతనంగా అత్యంత సుందరంగా నిర్మిస్తున్న పట్రా కులస్థుల కళ్యాణ మండపం మరియు అన్నదాన సత్రం ను ఆదివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పెద్దపోతుల చిన్న ఆంజనేయులు,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సత్యసాయి జిల్లా అధ్యక్షులు,మాజీ యం.బి.సి డైరెక్టర్ గుజ్జు రామాంజనేయులు, సారే వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి వెంకట రమణ,పెంచలయ్య సందర్శించి ప్రారంభోత్సవ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 8న వ తేదీన బ్రహ్మం గారి మఠం లో నూతనంగా నిర్మించిన పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి రాష్ట్రంలో నలుమూల నుంచే కాకుండా, పక్క రాష్ట్రలలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలి అని, కళ్యాణ మండపం నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్క పట్రా కులస్తునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దాదాపు 3 కోట్ల వ్యయం తో బ్రహ్మంగారిమఠంలోని కాలానికి అనుగుణంగా అత్యంత సుందరంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ కళ్యాణ మండపం పట్రా కులస్తులకు ఎంతో గర్వకారణమని కావున ప్రతి ఒక్కరూ ఈ ప్రారంభోత్సవ వేడుకలకు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## మానవత నెలవారి సమావేశం

సుండుపల్లె మేజర్ న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సుండుపల్లి మండల నెలవారి సమావేశం ఆదివారం సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగింది. సమావేశంలో మార్చి నెలలో సంస్థ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. రాబోయే నెలలో అవసరమైన ప్రాంతాల్లో ప్రజలు కూర్చోవడానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

అలాగే ఈ నెలలో నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, అందుకు సహకరించిన దాతలకు మరియు పాల్గొన్న ప్రతి మానవత సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెలలో స్వర్గస్తులైన మానవత కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ వారికి సంతాపం తెలియజేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల టీడీపీ నాయకుడు పార్నపల్లెకు చెందిన పుల్లా నాయుడు కుమారుడు యశ్వంత్ చౌదరి వివాహ వేడుక అనంతపురంలోని కమ్మ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి హాజరయ్యారు కళ్యాణ వేదికపై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకకు వచ్చిన పరిటాల శ్రీరామ్ బీటెక్ రవి తో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో పులివెందుల , ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు వివాహానికి విచ్చేసిన పార్టీ శ్రేణులను, అభిమానులను నాయకులు సాదరంగా పలకరించి, వారితో కాసేపు ముచ్చటించారు.





## రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలో రేపటి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుండగా, విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ సూచించింది. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. భద్రతా ఏర్పాట్లతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోంది. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ప్రత్యేక నిఘా కొనసాగనుంది. విద్యార్థులు హాల్‌టికెట్, అవసరమైన స్టేషనరీతో సమయానికి కేంద్రాలకు చేరుకుని నియమాలను పాటించాలని అధికారులు సూచించారు.

## పులివెందుల డివిజన్ టాలెంట్ టెస్ట్‌లో రెండవ ర్యాంక్



తొండూరు మేజర్డి న్యూస్:-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లపురెడ్డి పల్లెలో 22-02-2026 న జరిగిన పులివెందుల డివిజన్ టాలెంట్ టెస్టులో తొండూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగడూరు లో10 వ తరగతి చదువుతున్న కె.బద్రీనాథ్ రెడ్డి 100 కి 71 మార్కులతో మంచి ప్రతిభను కనబరచి పులివెందుల డివిజన్ లో ద్వితీయ స్థానం సాధించి 5000 రూపాయల నగదు బహుమతి, మెమెంటో మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది అలాగే జె.అనూరాధ అనే విద్యార్థి 100 కి 61 మార్కులతో కన్సోలేషన్ బహుమతిగా 500 రూపాయల నగదు ,ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది . వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.బాబు రెడ్డి ,గణిత ఉపాధ్యాయులు జి.రాజా పాఠశాల సిబ్బంది , గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆందోళనపై దౌర్జన్యం దుర్మార్గం

- కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి ఇది నిదర్శనం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ విమర్శలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ సందర్భంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఒక రాజ్యాంగబద్ధమైన ప్రజా స్వామ్య హక్కు అని,పాలకులు తీసుకొనే నిర్ణయాలు సరిగా లేకపో ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు రాజ్యాంగ బద్ధమని,అభిప్రాయ భేదాలు ఉన్నప్పుడు చర్చలు,సంభాషణల ద్వారా పరిష్కారం కనుగొనాలి గానీ,పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం హేయమైన చర్య,ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నమయ్య కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ భాగస్వామ్యంగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అనంతపురం మరియు కర్నూలు జిల్లాల్లో కాంగ్రెస్ కార్యాలయాలపై దాడి చేయడం,గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడికి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాజకీయ భేదాలను హింసగా మార్చడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచే చర్యగా ఆయన అభివర్ణించారు.ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,హింసకు బదులు చర్చ,ద్వేషానికి బదులు ప్రజాస్వామ్య సంభాషణ ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని,అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు.ఈ రోజు అధికారంలో ఉన్న బీజేపీ వారు రేపు ప్రతిపక్షంలో ఉండవచ్చునని,రేపు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తారని,అందుకే అధికారాన్ని అహంకారంగా కాక,బాధ్యతగా చూడాలని హితవు పలికారు.

# చిల్లా కిరణ్ రెడ్డి వివాహానికి హాజరైన మాజీ మంత్రి అంబటి రాంబాబు





రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలం వెంకట్ రెడ్డి పల్లి గ్రామం నందు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు చిల్లా గురివిరెడ్డి కుమారుడు యూకే వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్ చిల్లా కిరణ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు అం బటి రాంబాబు , వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉ కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఉ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అనంతరం కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి కార్యకర్తలు నాయకులతో కాసేపు మాటామంతి నిర్వహించి అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గారు మాట్లాడుతూ: సోషల్ మీడియా కార్యకర్త వివాహ రిసెప్షన్కు విచ్చేసిన అంబటి రాంబాబుకి ముందుగా కోడూరు నియోజకవర్గ ప్రజలు తరపున స్వాగతం తెలియజేస్తు ఏది ఏమున్నా ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిత్వం గల వ్యక్తి అంబటి రాంబాబు అన్న అలాంటి రాంబాబు అన్న ఇంటి పై ఇటీవలే కూటమి నాయకులు చేసిన దాడినీ వివరిస్తూ నారా లోకేష్ రెడ్డి బుక్ రాజ్యాంగంలో భాగంగానే ఇటువంటి దాడులు దుశ్చర్యలకు కూటమి నాయకులు దిగుతున్నారని అయినా కానీ ఎక్కడ భయపడకుండా, నిర్భయంగా కూటమి నాయకులు పెట్టిన అక్రమ కేసులను ఎదురుకొని బెయిల్ పై విడుదలై ఇంటికి వచ్చే తరుణంలోనే ఆయనకు దారి పొడవునా ప్రజలు అభిమానులు పూలు చల్లుతూ స్వాగతం పలకడం రాష్ట్రం మొత్తం చూసారని, ఇంకొక ముఖ్య విషయం చెబుతూ జైలుకు వెళితే ఎవరైనా భయపడతారులే భయపెడదాంలే అనుకొని ఈ కూటమి నాయకులు ప్రయత్నించారని కానీ జైలు నుండి వచ్చిన తర్వాత అంతకు ఇంతే రెట్టింపు ఉత్సాహంతో అంబటి రాంబాబు అన్న గారు ఉన్నారని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు తమకు అండగా ఉంటారని లివైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉ కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ: రైల్వే కోడూరుకు కు చెందిన ఉకె సోషల్ మీడియా కార్యకర్త వివాహ రిసెప్షన్కు విచ్చేసిన నాకు ఇంతటి అభిమానం చూపిన నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అంటూ గత 2012 బై ఎలక్షన్ సమయంలో ఈ ప్రాంతానికి మొట్టమొదటిగా విచ్చేశానని 18 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నానని అనంతరం కోర్టు వారి ఆదేశాలతో బెయిల్ పై విడుదలయ్యానని కోటమ్మ నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంత అనగతొక్కాలని అవసరమైతే జైలు జీవితం గడిపే దానికైనా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారని మీ ఉడత బెదిరింపులకు ఎవరో భయపడరని ఈ రెండు సంవత్సరాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిపోయిందని ఇక ఈ తెలుగుదేశం ప్రభుత్వం జీవితంలో గెలిచే అవకాశాలు లేవు అని వచ్చే 2029లో వైఎస్ఆర్సిపి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రినీ చేసుకోవడానికి రాష్ట్ర ప్రజలం దరూ సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ కెవ్వ శ్రీనివాసులురెడ్డి, పందుగాయల రత్నాకర్, సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,జడ్పిటిసి రత్నమ్మ, వైస్ ఎంపీపీ 2 మందల శివయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ నంద బాల,సర్పంచ్ రామకృష్ణ, శ్రీరామ్ వినోద్,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, సిద్దు రాయల్,ఎంపీటీసీ బందారు మల్లికార్జున, మహిళా నాయకురాలు నారాయణమ్మ, అరుణమ్మ, ఎంపీటీసీ పుష్పలత, గౌసియా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రెయిన్బో విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా టాలెంట్ టెస్ట్..

## శాంతినికేతన్ హైస్కూల్ మైదుకూరు విద్యార్థుల ప్రతిభ



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు నియోజకవర్గం కాజీపేటలోని రెయిన్బో విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ నియోజవర్గ స్థాయిలో వివిధ పాఠశాల నుండి వందల సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం జరిగింది.. ఈ మెగా టాలెంట్ టెస్ట్ లో నియోజవర్గ స్థాయిలో మొదటి బహుమతి యల్. ధనుష్ కుమార్ రెడ్డి 20,000/- శాంతినికేతన్ హై స్కూల్ మైదుకూరు. రెండవ బహుమతి ఆర్.నీరజా రెడ్డి 15,000/- శాంతినికేతన్ హై స్కూల్ మైదుకూరు.మూడో బహుమతి, టి. ఇంద్రనీలా కుమార్ 10,000/- శాంతినికేతన్ హైస్కూల్ మైదుకూరు సాధించారు. 1.మొదటి బహుమతి,20,000 దాత,ఎ.ఎ. విద్యాసంస్థల యాజమాన్యం, తిరుపతి 2. రెండవ బహుమతి,15.000, దాత శ్రీ వెంకటేశ్వర జూనియర్ అండ్ డిగ్రీ బాలికల కళాశాల మైదుకూరు 3. మూడవ బహుమతి,10.000, దాత,ఎ.ఎ. విద్యాసంస్థలు మైదుకూరు.మూడు విద్యాసంస్థల ప్రోత్సాహంతో మైదుకూరు నియోజకవర్గం లో గతంలో ఎన్నడు లేని విధంగా, మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడం కోసం, రెయిన్బో విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా రెయిన్బో విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి పదవ తరగతి అనేది విద్యార్థి భవిష్యత్తును నిర్ణయించే తరగతిని విద్యార్థి బంగారు భవిష్యత్తు కోసం తన ఉపాధ్యాయుల బృందంతో నియోజవర్గ స్థాయిలో మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించి దాని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, విద్యార్థులకు చదువుతోపాటు పోటీ పరీక్షల్లో నైపుణ్యత అవసరమని విద్యార్థుల నైపుణ్యాన్ని భవిష్యత్తులో మెరుగుపరచుకో వడానికి ఈరోజు నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఉపయోగపడుతుందని, మెగా టాలెంట్ టెస్ట్ కు నగదు బహుమతి సహకరించిన దాతలకు డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ మూడు బహుమతులు సాధించిన శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది, ఈ మెగా టాలెంట్ టెస్ట్ కు కృషిచేసిన రెయిన్బో విద్యా సంస్థల ఉపాధ్యాయుల బృందాన్ని డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి అభినందించడం జరిగింది.



## నిర్మాణంలో నిలిచిపోయిన అంగన్వాడి భవనాలను పట్టించుకునే వారు లేరా..?

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె,సింగరాయ పల్లె, గంగాయపల్లె పెండ్లి మరి గ్రామాలకు 2016 లో నూతన అంగన్వాడి కేంద్రాల నిర్మించాలని ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే అప్పుడు కాంట్రాక్టర్ కొంతమేర పనులు ప్రారంభించి వదిలేశారు. అప్పటినుండి ఇప్పటివరకు కంపచెట్లకు నిలయంగా మారిపోయాయి. అంగన్వాడి కేంద్రాలు మాత్రం అద్దె భవనాల్లోని నడిపిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న నిరుపయోగంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఇది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా లేక అధికారుల అలసత్వమా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతో ఖర్చు చేస్తుంది. నిరుపయోగంలో ఉన్న భవనాలపై దృష్టి పెట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు మండలంలో నిరుపయోగంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను పునర్నిర్మించి విద్యార్థులకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## రికార్డులు లేని వాహనదారులకు జరిమానా




కలసపాడు, మేజర్ న్యూస్ : కలసపాడు లోని తెల్లబాడు రోడ్డులో కలసపాడు ఎస్సై సుభాన్ , సిబ్బంది తో..కలసి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను పై చలానాలు విధించడం అయినది. ఇందులో కలసపాడు ఎస్ఐ సుభాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అజారుద్దీన్. ఎస్ బి కానిస్టేబుల్ పాల్గొన్నారు

## టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రభంజనం
## - హెచ్ఎం నాగాంజనేయులు



వేంపల్లె మేజర్ న్యూస్:పదోతరగతి టాలెంట్ టెస్ట్ పోటిల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించి నట్లు హెచ్ఎం నాగాంజనేయులు అభినందించారు. ఆదివారం నల్లపురెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ పోటిలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వై.పూజ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి బహుమతి కింద రూ.6 వేలు నగదు ప్రైజ్ మనీ అందుకుంది. అలాగే నల్లపురెడ్డిపల్లి జడ్పీ పాఠశాల హెచ్ఎం రవిచంద్రరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థిని పూజ మంచి ప్రతిభ చూపిందని, తాలుకా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకోవడం అభినందనీయం అన్నారు. విధ్యార్థిని పట్ల హెచ్ఎం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కన్సోలేషన్ కింద మరో ఇద్దరు విద్యార్థినిలు గర్విత, పావనీలు బహుమతులు అందుకున్నారు.

## ముదిరాజ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక



వేంపల్లె మేజర్ న్యూస్: ముదిరాజ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక గవిమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవాధ్యక్షుడు జీ.ఓబులేసు, అధ్యక్షుడు పివి.చలపతి, ఉపాధ్యక్షులు నాగార్జున, అంజీ, బాలనర్సింహులు, వెంకటేష్, కార్యదర్శి అంజీ, సహాయ కార్యదర్శి రమణ, కోశాధికారి వెంకట సుబ్బయ్య, సహాయ కోశాధికారి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. మల్లేష్ గా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు..



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి విక్రయం, అక్రమ చలనం, అనుమానాస్పద కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా ప్రత్యేక బృందాలు రంగంలోకిదిగి చర్యలు చేపట్టారు. నాయుడుపేట --డివిజన్ పరిధిలోని మెనకూరు గ్రామం (రాజ్జు ఏరియా) లోని ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతంలో కూడా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కడ నివసిస్తున్న వలస కూలీల వివరాలు సేకరించడంతో పాటు మరియు వారి గుర్తింపు పత్రాలు పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్డీపీఓ, నాయుడుపేట వారు వలస కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, చట్టం , శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని సూచించారు. మద్యం సేవనం, గంజాయి వినియోగం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. మహిళలు , పిల్లల పట్ల గౌరవప్రదమైన ప్రవర్తన కొనసాగించాలని, సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. రైల్వేకోడూరు పరిధిలోని సమతానగర్ ప్రాంతంలో కొడూరు రూరల్ సర్కిల్ సీఐ, ఎస్ఐలు మరియు సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.పలు ఇళ్లలో సోదాలు నిర్వహించి, రికార్డులు లేని 15 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నరు. అనుమానాస్పద వ్యక్తులపై విచారణ చేపట్టి, ప్రాంతీయ సమస్యలపై స్థానికులతో చర్చించడం జరిగింది. కట్టుదిట్టమైన పర్యవేక్షణ జిల్లా వ్యాప్తంగా ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరంగా కొనసాగుతాయని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు.

## యువకుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు..



కాశినాయన మేజర్ న్యూస్ : కాశి నాయన మండలం గంగన్న పల్లె హరిజవాడ కు చెందిన కందుల దిలీప్ (24).. ఫ్లిప్ కార్ట్ ,అమెజాన్ లో డెలివరీ బాయ్ గా పని చెస్తున్న దిలీప్.. మండలంలోని నాయనపల్లె గ్రామానికి చెందిన యువతికి పార్సిల్ డెలివరీ విషయంలో దిలీప్ పైన అనుమానం పడిన తల్లిదండ్రులు..కలసపాడు మండలం పుల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బంధువుల సహకారంతో నా పైన పెట్రోల్ పోసి నిప్పు పంపించినారని తెలిపిన బాధితుడు దిలీప్.పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు తరలింపు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న కాసినాయన పోలీసులు..